File Copy
Dept. of Information and Public Relations, Hvd. A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 321 ** హైదరాబాద్, బుధవారం, 8-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

100056

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిచాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నేటి నుండి ఢిల్లీలో రేషనింగ్

న్యూఢిల్లీ, డిసెం 7

ఢిల్లీ నగరంలో రేపటి నుండి చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెడుతూ భారత రక్షణ నిబంధనల క్రింద కేంద్ర ప్రభుత్వం నేడు రెండు ఉత్తర్వులు విడుదల చేసింది. యూనియన్ పాంతం నుండి పైటికిగాని, పైటి నుండి యూనియన్ ప్రాంతానికిగాని రేషన్ వస్తువులసరఫరా పూర్తిగా నిషేధించబడింది. పరిక్షేటర్లు అ పైన ఉండే నిర్ణీత ఆహార వస్తువుల స్టాకులు ఎప్పటి కప్పుడు వెల్లడిస్తుండాలి.

వచ్చే 4 నుండి వారం దినాలు శాస్త్రి-అయూబ్ తాష్కెంట్ చర్చలు

నిర్విద్ధసంధి ముఖ్యావసరమనీ, కాశ్మీర్ చర్చనీయాంశం కాజాలదనీ భారతప్రధాని పునఃప్రకటన

పాకిస్తాన్‌చే ఇచ్చోగిల్ కాలువ రక్షణ శ్రేణిగా మార్పు

భారత్‌కు గూడా ఇట్టి శ్రేణి నిర్మించే విషయాన్ని ఆలోచిస్తామని చ్యవన్ ప్రకటన

న్యూఢిల్లీ డిసెం 7

పాకిస్తాన్ మేజిజాట్ రక్షణశ్రేణిని విస్తరించినట్లు పాకిస్తాన్ ఇచ్చోగిల్ కాలువను కూడా రక్షణ చేసుకొన్నట్లు శత్రువు టాంకుదాడిని నిరోధించుటకు ఏర్పాటుచేసే విషయాన్ని గూర్చి యోచించవలసి ఉంటుందని రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ నేడు రాజ్యసభలో అన్నారు.

ఇటువంటి రక్షణ శ్రేణులవల్ల రక్షణ కలుగుతుందన్నది భ్రమ అని తేలిందని పలువురు సభ్యుల ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ చ్యవన్ వివరించారు. అది మనను శాశ్వతంగా రక్షించలేక పోయినా శత్రువు దేనో మెరుపుదాడి నుండి కాపాడినట్లుగా రక్షణనిస్తాయని ఈ కాలవ్యవధిలో మనంతీసుకునే దాడికి ఏర్పాట్లు చేసుకొనే అవకాశం ఉంటుందని, ఉద్దేశ్యంతోనే భారత ప్రభుత్వం గూడా వీటిని నిర్మించటాన్ని గూర్చి యోచించవలసి ఉంటుందని రక్షణ మంత్రి చెప్పారు.

మన టాంకులు దాడి సాగకుండా పాకిస్తాన్ ఇంతకుపూర్వంమండే ఇచ్చోగిల్ కాలువను రక్షణ శ్రేణిగా అభివృద్ధి చేసుకొన్నవిషయం ప్రభుత్వానికి తెలుసనీ, పాకిస్తాన్ చేసుకొన్న రక్షణఏర్పాటుల వలన లాహోరు రంగంలో మన సైన్యాలు కొన్ని ఇబ్బందులను యెదుర్కొనవలసి వచ్చిందని శ్రీ చ్యవన్ వివరించారు.

మణిపూర్‌లో పెద్ద పెట్టున నాగాల దాడులు

బెంగ్నోపల్ సబ్‌డివిజన్‌లో కమీషనర్ ఉత్తర్వులు

ఇంఫాల్, డిసెం

మణిపూర్‌లో అంతర్జాతీయ హద్దు ప్రాంతంలోని బెంగ్నోపల్‌లోని 15మైళ్ళ ప్రాంతాన్ని అరాజక ప్రధాన కమిషనర్ శ్రీ కాళేశ్వర ప్రసాద్ పరిధిలోనికి ప్రాంతంగా ప్రకటించారు. ఈఉత్తర్వు డిశంబరు 16వ తేదీవరకూ అమలులో వుంటుంది.

సైనిక శక్తిని పొందుటకు అజ్ఞాత నాగాలను దొంగదాటుగా తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించనీయకుండా చేయుటకని ఈఉత్తర్వు అమలు జరుపబడింది.

బర్మా ప్రభుత్వం తరిమివేయటము చేత, నాగాలు తిరిగి మణిపూర్‌లో ప్రవేశించారు.

అజ్ఞాతనాగా బృందానికి, మణిపూరు సాయుధ పోలీసు దళానికిమధ్య టాంగ్నోపల్ సబ్‌డివిజన్‌లో మొన్న ఐదుగంటలపాటు సాయుధ సంఘర్షణ జరిగింది. ఇందులో నాదాపు వెయ్యి మంది నాగాలు పాల్గొన్నట్లు భావించబడుతున్నది.

నాగాల సాయుధదళం మరొకటి తిపాయ్‌ముఖ పోలీసు కాణామీద కాల్పులు జరిపింది. పదినిమిషాలపాటు కాల్పులు జరిగాయనీ, ఎట్టి నష్టమూ సంభవించలేదని అధికార వర్గాలు ప్రకటించాయి.

వానిక్‌కు నేపాల్ రాజదంపతుల ప్రయాణం

బొంబాయి, డిసెం 7

బొంబాయి నగరములో ఒకరోజు ఉన్నతర్వాత నేపాల్ రాజు మహేంద్ర రాణి రత్న నేటిమధ్యాహ్నం ప్రత్యేక విమానంలో వానిక్ వెళ్ళారు. మహారాష్ట్ర హోంమంత్రి డి.ఎస్. దేశాయి వీరికి వెంట వానిక్‌కు పోయారు.

తేరళ మధ్యాంతర ఎన్నికలు

ఎపుడు జరిపేదీ చెప్పలేమని న్యాయశాఖమంత్రి శ్రీ సేన్ ప్రకటన

కొత్తఢిల్లీ, డిసెం 7

కేరళలో మధ్యాంతరపు ఎన్నికలు జరిపే విషయాన్ని గూర్చి ఇప్పుడే నిర్ణయించ లేమని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ.కె.సేన్ లోకసభలో చెప్పారు.

కేరళలోని పరిణామాలను కేంద్రం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదనీ ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించ చేయాలన్నదే ప్రభుత్వ కాంక్ష అని చెప్పారు.

రేషనింగ్‌ను ప్రవేశ పెట్టేందుకు కొన్ని రాష్ట్రాల సంతోషం

లోకసభలో శ్రీ సి.సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 7

అనేక కారణాలవల్ల కొన్ని రాష్ట్రాలు రేషనింగ్‌ను వెంటనే ప్రవేశపెట్టడానికి సంతోషిస్తున్నాయని నేడు లోకసభలో ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

శ్రీ ఆర్. కారువాకు సమాధానమిస్తూ ఈ రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వము చర్చలను జరిపిందని. దేశములోని పెద్దపట్టణములన్నింటిలో స్థాయి రేషనింగును అమలు చేసేందుకు అవకాశం ఉండగలదని సుబ్రహ్మణ్యం చెప్పారు.

చంద్రగోళానికి పంపిన రష్యారోదసీ నౌక

నెమ్మదిగా దిగటంలో విఫలమైందని ప్రకటన

మాస్కో, డిసెం 7

చంద్రఉపగ్రహంపై రోదసీ నౌకను నెమ్మదిగా దింపుటకు రష్యాచేసిన మూడవ ప్రయత్నం కొద్దిలో విఫలమైంది.

నౌకను నెమ్మదిగా దించే పరికరాలు అన్నిదశలలోనూ అనుకున్నట్లు పనిచేస్తూనే వున్నాయి. కాని ఆఖరిదశలో మాత్రం పనిచేయలేదు. అందుచేత ఈసారికూడా క్రమఫలితం దక్కలేదు.

ఈ నౌకా ప్రయోగం గత శుక్రవారంనాడు జరిగింది.

ఆఖరుదశలో మాత్రమే నౌకను నెమ్మదిగా చంద్రుని ఉపరితలముపై దింపేపరికరాలు పనిచేయకపోవటాన్ని బట్టి, అంతిమ విజయ సాధనకు రష్యా శాస్త్రవేత్తలు అతిసమీపానికి వచ్చినట్లు భావించవచ్చునిటాస్ వ్యాఖ్యానించింది.

జనరల్ మరాంబియో ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిసెం 7

జనరల్ టులియో మరాంబియో లాహోర్‌నుండి ఈ సాయంత్రం ఢిల్లీ చేరాడు. సమితిశాంతిలో విమానంలో అయనతోపాటు మరి ముగ్గురు కూడా వచ్చారు. పాకిస్తాన్‌లో జనరల్ మరాంబియో సమితిసైనిక పరిశీలకుల వర్గం అధిపతి మేజర్ జనరల్ మాక్డొనాల్డు కాశ్మీరులో సమితి ప్రధాన పరిశీలకుడు జనరల్ నిమ్మోను కలిశారు.

...

జైపూరులో కాంగ్రెస్ మహాసభలు

జైపూర్, డిసెం 7

చిత్తూరు కోటనుండి జైపూర్‌లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశంజనవరిలో నిర్ణయించబడింది. రాజస్థాన్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఈనిర్ణయాన్ని తీసుకున్నది. రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ప్రధాని లాల్ బహదుర్ శాస్త్రితో సంప్రదించనిమీదటనే యీ స్థలం మార్చునిర్ణయించబడినది ఈసభలు జనవరి 18 నుండి 21 వ తేదీవరకు 90 ఎకరాల స్థలంలో జరుగుతాయి.

సమాలోచనలకై శ్రీ కౌల్ నేడే ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, డిసెం 7

ప్రధాని శ్రీ లాల్ బహద్దరు శాస్త్రి, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌ల తాష్కెంటు సమావేశం జనవరి 4న తేదీన సంభవించవచ్చునని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఇరువురూ వారం దినాలపాటు చర్చలు జరుపసాగించవచ్చునని కూడా తెలుస్తున్నది. ఉభయులూ చర్చించుకుంటున్నప్పుడు హాజరు కాకపోయినా రష్యాప్రధాని కోసిగిన్ సంప్రదింపులకు సిద్ధంగా ఉండగలడట.

భారతప్రధాని తాష్కెంట్ చర్చలకు వెళ్ళే ప్రతినిధివర్గంలో ఎవరెవరు ఉండేదీ ఇంకా తేల్చబడలేదుగాని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా ప్రధాని వెంటఉండారనిమాత్రం భావించబడుతున్నది.

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ ఈ వేళ రష్యా ప్రధాని కోసిగిన్‌ను కలిసి శాస్త్రి-అయూబ్ చర్చల తేదీని స్థిరపరిచేందుకు మంతనాలు జరిపినట్లు కూడా తెలిసింది. నేడే అతిశీఘ్రగతిన ఒక పాలి రేపు ఢిల్లీ, లండన్, మాస్కోల నుండి జరుగుతుందట.

ఇండియా పాకిస్తాన్‌ల రాయబారులు తమ సమస్యల్ని తామే పరిష్కరించుకోవాలని తాంగా ఎట్టి పరిష్కార సూచనలూ రష్యా రాయబారులు చేయబోరనీ అవగతమౌతున్నది.

ఈ తాష్కెంట్ చర్చలకు రష్యా రాయబారులు అమిత ప్రాధాన్యం ఇస్తున్నారు. రెండు కమ్యూనిస్టేతర ఆసియా పొరుగు రాజ్యాలమధ్య సహకారానికి రష్యా తన సుహృద్భావాన్ని వినియోగించడం ఇదే ప్రథమం శ్రీ టి.ఎన్. కౌల్ తాష్కెంట్ చర్చలనుగురించిన వివరాల సమాలోచనలకై నేడు వైలుదేరి ఢిల్లీ వస్తున్నారు. మళ్ళీ వారందినాల తర్వాత ఆయన మాస్కో వెళ్లుతారు

తాష్కెంటు చర్చలలో కాశ్మీర్ వ్యవహారం అసలు ప్రస్తావనకే రాజాలదని ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఢిల్లీ శివార్లలోని రాజోరి గార్డెన్స్‌వద్ద జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ స్పష్టంచేశారు. కాశ్మీరు సమస్య రాజకీయరాలకు సంబంధించినదిగాదన్న భారత ప్రాథమిక విధానం నుండి ఒక్క అంగుళమైనా అటుఇటు అరిగేది లేదని ప్రధాని అన్నారు. రష్యాప్రధాని ఆహ్వానాన్ని అంగీకరించడముండే ఉద్దేశ్యం వాదికి సుస్పష్టం చేశానని కూడా శ్రీ శాస్త్రి వెల్లడించారు.

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ కాశ్మీర్ మినహా మరే అంశంమీద చర్చించి ఉభయదేశాల సంబంధాలు బాగుపరచేందుకు ఉద్దేశించిన ఎన్నిసార్లు చర్చలకైనా తానుఒప్పుకుంటానని శ్రీ శాస్త్రి వ్యక్తంచేశారు.

నేడే సమావేశంలో ప్రధాని శ్రీ శాస్త్రి ఒకా 22వేల రూపాయల రక్షణనిధి సమర్పించబడింది. పెరోల్ బాగ్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడైన ఏర్పాటైన ఈసమావేశానికి శ్రీ బ్రిహ్మప్రకాశ్ ఎం. పి. అధ్యక్షత వహించారు.

భారతదేశంతో యుద్ధమేఘాలు తేలి శాంతియే కాలాలో పాకిస్తాను ముందు తెల్పుకొని చర్చలకు ఉపక్రమించాలని ప్రధాని శ్రీ శాస్త్రి నేటి ఈ బహిరంగ సభలో చెప్పుకొచ్చారు. పాకిస్తాను దురాక్రమణ బుద్ధిని విడనాడాలి, భారత దేశం ఎన్ని పర్యాయాలో ఇది వరకు ప్రతిపాదించి ఉన్న నిర్విద్ధ సంధికి ఒడంబడాలి, అటువంటి సంధి ఏర్పడితే ఆపిమ్మట ఏ సమస్య అయినా చర్చలద్వారా పరిష్కరించుకోగల సహకార్య లభిస్తుంది. అప్పటి కైనా కాశ్మీర్ వ్యవహారం చర్చనీయాంశం కానేరదని ప్రధాని శ్రీ శాస్త్రి విస్పష్టపరిచారు.

పాకిస్తాను యుద్ధ విరమణ ఉల్లంఘనలు, చైనా కవ్వింపు చర్యలను పేర్కొని శ్రీ శాస్త్రి ప్రసంగాలని కయినా ప్రజలు సన్నద్ధంగా ఉండాలన్నారు.

రష్యా కొత్తబడ్జెటు:

రక్షణవ్యయం హెచ్చింపు, "పిండికొద్దీ రొట్టె" విధానం

ఇప్పటి టార్గెట్లుకన్న వచ్చేయేడు పారిశ్రామికోత్పత్తుల లక్ష్యాల తగ్గింపు

మాస్కో, డిసెంబరు 7

సిద్ధాంత వాదానికి సంబంధించిన టార్గెట్లు పెట్టుకోడం కాకుండా "పిండికొద్దీ రొట్టె" పద్ధతి టార్గెట్లతో 1966 ఆర్థిక ప్రణాళికను రష్యా ప్రభుత్వం తయారుచేసింది. దీనివల్ల ఈ సంవత్సరం టార్గెట్లకన్న వచ్చేయేడు టార్గెట్లు తగ్గింపబడ్డాయి. వచ్చేయేడు రక్షణవ్యయంలో 5 శాతం హెచ్చుదల ఉంటుంది.

1965 లో రష్యాలో పారిశ్రామికోత్పత్తిలో 8.1 శాతం హెచ్చుదలకు అనువుగా ప్రణాళిక తయారయింది. ఈ యేడాది జరిగిన, ముడి పదార్థాల ఉత్పత్తి పరిస్థితి దృష్ట్యా 1966 పారిశ్రామికోత్పత్తుల టార్గెట్ 6.7 శాతానికి మాత్రమే నిర్ధారించాడు. భారీపరిశ్రమల రంగములో కూడా ఈ యేడాది టార్గెట్ 8.2 శాతం ఉండగా వచ్చేయేడు టార్గెట్ 8.9 శాతంగా నిర్ణయమైంది. కొనుగోలు వస్తువుల టార్గెట్ కూడా ఈ విధంగానే 7.7 శాతంనుండి 6 శాతానికి తగ్గించబడింది. కార్మికుల ఉత్పాదక లక్ష్యం కూడా ఈ యేడాది కన్నా 1 శాతం తగ్గించబడింది; అంటే 4.7 శాతంగా నిర్ణయించబడిందన్నమాట.

ఈవేళ క్రెమ్లిన్‌లో సమావేశమైన 1400 మంది సుప్రీం సోవియట్ ప్రతినిధులకు డిప్యూటీ ప్రధాని బెలాయ్ బైబోకోవ్ వేడి ప్రణాళికను సమర్పించారు. బైబోకోవ్‌ను రష్యా ఆర్థికప్రణాళికా వ్యవహారాల అధ్యక్షుడుగా రెండువేల ప్రకటించారు.

పార్టీ ప్రథమకార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నేవ్ మున్నగు రష్యన్ కమ్యూనిస్టు ముఖ్యులంతా ఈ ప్లెనమ్ సమావేశానికి హాజరయినారు.

ఇక రక్షణ రంగంలో గత రెండేళ్ళుగా తగ్గుదలకు దారితీస్తున్న నేటా ఇంపుల్సు ఈయేడు ఐదుశాతం పెంచారు. 1966 లో రష్యా సైనిక వ్యయము 18400 మిలియను రూబుల్సు కేటాయించబడ్డాయని అర్థిక మంత్రి వాసిలీ గర్బుజోవ్ నేడు వెల్లడించాడు. ఈ మొత్తం రష్యాబడ్జెట్‌లో 12.8 శాతం ఉంది. 1965 బడ్జెట్‌లో సైనిక వ్యయం 16.1 శాతం ఉంది. అప్పటి నుండి రెండేళ్లు ఈ వ్యయము తగ్గిస్తూ వచ్చారు. అంతర్జాతీయ రంగములో యుద్ధోద్రిక్త పరిస్థితి తగ్గినందున ఈ హెచ్చింపును ఇప్పుడు తలపెట్టినట్లు గర్బుజోవ్ తెలిపాడు.

గోవా పి.సి.సి.అధ్యక్షుని ఆచూకీకై పోలీసుల దర్యాప్తు

బొంబాయి, డిసెం 7

గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ బొంబాయిలో నవంబరు 29నుండి కాణ తెలియకుండా పుచ్చారనే ఫిర్యాదుపై బొంబాయి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

కాంతాక్రజ్ దగ్గరలో ఉన్నట్టి డ్రింగ్ హాళ్ నుండి గత శుక్రవారము శ్రీ కాకోడ్కర్ లగేజీవగైరా తీసుకొనుడా బయటకు వెళ్ళారని ఆతర్వాత మళ్ళీ తిరిగిరాలేదని చెబుతున్నారు. ఢిల్లీ నుండి తిరిగివచ్చి బొంబాయిలో వుంటున్న కాకోడ్కర్ ఆరోగ్యము గత కొన్నిరోజులనుండి బాగులేదు.

బాలాగంజు ఆంజనేయస్వామి ఉత్సవాలు

హైదరాబాద్, డిసెం 7

శ్రీమదాంజనేయస్వామి సింధూర కవచ విమోక పునఃప్రతిష్ఠ సందర్భంగా విశ్వావసు మార్గశిర బహుళ 1 గురువారం 12వ తేదీ నుండి మార్గశిరబహుళ తృతీయ శనివారము 11వ తేదీవరకు హైదరాబాద్ లాల్ దర్వాజా ఇంటు ఎండ్ ప్రదేశ వీరమ్మ దేవాలయంలో శ్రీరామ లింగేశ్వర భక్త సమాజము వారిచే శ్రీ ఆంజనేయ స్వామి వారి సంప్రోక్షణ, కళావ్యాస, హోమం, పూర్ణాహుతి అన్న దానకార్యక్రమాలు జరుపబడుతాయి.

నవలా కథ కాదు నిజమే!

20 లక్షల నగదు, 15 లక్షల స్వర్ణం, 300 తులాల వజ్రాలు రహస్య మందిరాల్లో పట్టుబడి

కాయకష్టానికి అనర్హులుగా మారుతున్న భారతీయులు

తింటున్న నీరసాహారమేనని వివరణ

న్యూఢిల్లీ డిసెం 7

పుష్టికరాహారం స్వల్పంగా తీసుకోగలుగుతున్న కారణంగా భారతదేశంలోనివయోజనుల్లో 20 శాతం కాయకష్టం చేయవలసినప్పుడు పనులకు అనర్హులుగా ఉన్నారని ఇండియాలో యూనిసెఫ్ సలహాదారు డా॥ డి. కె. ఫెరిస్ (కెనడా) నేడు తెలియజేశాడు.

సాధారణ భారతీయుని ఆహారంలో ఈనాడు ప్రోటీనులు, విటమిన్లులోపిస్తున్నాయనీ మానసికంగా శారీరకముగా శ్రమించడానికి అవసరమైనంత శక్తిలేకపోతే ఆహారములో లేదని అందువల్ల సాధారణ భారతీయుని శారీరకపుష్టి, మానసిక స్థిరత తక్కువయి పోతున్నాయనీ డా॥ ఫెరిస్ వివరించాడు.

వ్యాన పర్వాపైన ఈసమావేశానికి శ్రీ బ్రిహ్మప్రకాశ్ ఎం. పి. అధ్యక్షత వహించారు.

వానికొకపూట భోజనమానే ఉద్యమం

మహారాష్ట్రలో ప్రభుత్వఅజ్ఞగా అమలు

బొంబాయి, డిసెం 7

వానికొకపూట భోజనం మానివేసే ఉద్యమం మహారాష్ట్రలో అతి శీఘ్ర ఉత్తర్వు రూపం చాలా అమలులోనికి రావటంచేత తొలిసారిగా నిన్న సాయంత్రం 5 గంటలకు హోటల్సు మూసివేయబడ్డాయి. ఆ రోజున విందులు జరగలేదు.

హోటల్సులో అత్యధిక భాగము మూసివేయబడ్డాయి. తెరచిఉన్నహోటల్సులో కాఫీ, టీ, పానీయాలు తప్ప మరేమీ ఇవ్వలేదు. అల్పరుకు శీతల, బిస్కెట్లు కూడా హోటల్సు ఇవ్వలేదు!

హోటలుభోజనం చేసినవారుకొన్ని లక్షల మంది ఉంటారు కనుక వారికి ఇబ్బందులుగకుండేట్లు ప్రభుత్వ ఆజ్ఞను పదలించమని హోటలుయజమానుల సంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

భారతదేశం చైనాతో సంప్రదింపులు జరుపాలని శ్రీ నంబూద్రిపాద్ సూచన

హైదరాబాదు, డిసెం 7

పాకిస్తాన్‌తో సంప్రదింపులకుసుముఖంగా ఉన్న భారతదేశం, చైనాతో సంప్రదింపులకు నిరాకరించటం సమర్థనీయం గాదని అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

సికింద్రాబాదులో నిన్న జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్, రష్యా ప్రధానిసూచనను అంగీకరించి, టాష్కెంట్ సమావేశానికి సమ్మతించిన ప్రధాని శ్రీ శాస్త్రి చైనా విషయాన్ని పరిశీలించుటకు అట్టి సమావేశాన్నే ఏర్పరచుకొనమన్న లక్ష్యపరమైన పిలుపు, రుమేయాం సూచనలను తోసివేసారని అన్నారు.

...

జర్నలిస్టుల తాత్కాలిక సహాయానికి వీలులేదు

రాజ్యసభలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, డిసెం 7

మరొకపారి పరిశ్రమల జర్నలిస్టులకు తాత్కాలిక సహాయాన్ని అందచేసే అవకాశము లేదని కాము ప్రభుత్వానికి తెలిపినట్లు రాజ్యసభలో కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

ప్రస్తుతంఅమలులోఉన్న జర్నలిస్టుల చేతనచట్టాల ప్రకారం, ఒకసారికిమించి తాత్కాలికసహాయం అందజేసే అవకాశం లేదని కూడా వివరించారు.

...

గేట్‌స్కాట్ ఆలుగడ్డ తెచ్చిన కొత్త తెగులు

అధిక ఫలసాయమిస్తుందని ఆశించిన ఆహారశాఖకు ఆశాభంగం

కొత్తఢిల్లీ, డిసెం 7

"గ్రేట్ స్కాట్" అని పిలువబడే ఆలుదుంపచిత్రాన్ని స్కాట్లాండునుండి దిగుమతిచేశారు. అధికఫల సాయాన్నిస్తుందని దాన్ని దిగుమతిచేస్తే, ఇది అభిమంటకు కొత్తరోగాన్ని తెచ్చింది.

ఈరోగాన్ని కుదర్చటం మనంఇంకా కనుగొనలేకపోతే కనుక దీన్ని సీలగిరిలో పండించటాన్ని ఆపుచేశామని రాజ్యసభలో ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ డి. ఆర్. చవన్ తెలియచేశారు.

వామపక్ష కమ్యూనిస్టు కార్యకర్తల రాజీనామా

హైదరాబాద్, డిసెం 7

వరంగల్ జిల్లా నరసంపేట శాఖా కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు, లింగగిరి సర్పంచ్, శ్రీ ఓ. కిష్టయ్యవారి అనుచరులు కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా ఇచ్చి కాంగ్రెసు పార్టీలో చేరుటకు దరఖాస్తులు పెట్టుకున్నారని ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడినది

రాష్ట్రపతి ఉపాధ్యాయులకు పెన్షన్ ప్రావిడెంట్ ఫండు సౌకర్యం

1966 అక్టోబరునుండి ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

లక్నో, డిసెంబర్ 7

ఉత్తర ప్రదేశ్‌లోని రెండు లక్షల ముప్పైఐదువేల మంది ఉపాధ్యాయులకూ ప్రభుత్వంపెన్షన్, ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యుయిటీ లభించేట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఈఉపాధ్యాయుల్లో సగానికంటే అధికులు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు.

ప్రభుత్వ ఉత్తర్వు 1964వ సంవత్సరం అక్టోబరునుండి అమల్లోనికి వచ్చినట్లుగా భావించబడుతుంది.

లోకసభలో ఇంగ్లీషు భాష

న్యూఢిల్లీ, డిసెం 7

లోకసభలో నిన్న ఇద్దరు సభ్యులు తమ ఇంగ్లీషు భాష యోగ్యతలపై వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ డి. పి. శర్మ విదేశీ వ్యవహారాల మంత్రిని ఒక ప్రశ్న అడుగుతూ పాకిస్తాన్‌లోని భారత హైకమీషన్ నిబ్బంది వ్యవహారం ఏమిటి (దిఫేట్ ఆఫ్ ది ఇండియన్ హైకమీషన్ స్టాఫ్) అని ఇంగ్లీషులో అడిగారు. అపుడు శ్రీ కపూర్‌సింగు అనే సభ్యుడు వ్యాకరణ దోషాలున్న "ఇంగ్లీషు" (అన్ గ్రామటికల్ ఇంగ్లీషు) అని వ్యాఖ్యానించారు.

వెంటనే ప్రొ. శర్మ కోపముగా ఎదురు దెబ్బతీస్తూ తమసహోదరుడు పంజాబీభాష ధోరణిలో ఇంగ్లీషు మాట్లాడుతాడు, పైగా నా ఇంగ్లీషు భాష గురించి వ్యాఖ్యానాలు చేస్తాడా? అని అన్నారు.

అంతలో సభాపతి శ్రీహనుమంతయ్య లేచుగనేసుకొని సభ్యులిద్దరు ప్రశాంతంగా వుండవలసిందని కోరారు. సభలో సభ్యులు మాట్లాడిన ఇంగ్లీషు భాష ప్రామాణికత గురించి తాను తీర్పుచెప్పలేకపోతుంటే ది. సభ్యులు మాట్లాడుతున్న ఇంగ్లీషు బ్రిటిష్‌రాణి భాష అవునా కాదా అనేది అప్రస్తుతమని, సభ్యులు పరస్పరం అర్థంచేసుకోవలసిందని ఆయన కోరారు.

హిందీభాషను బలపర్చే స్వామీ రామేశ్వరానంద మాట్లాడుతూ ఇంగ్లీషును రద్దుచేయడానికి ఇంగ్లాండునుండి ఇంగ్లీషు అధ్యాపకుడ్ని తీసుకరావలసి వుంటుందనీ, భారతదేశంనుండి ఆంగ్లేయులు వెళ్ళిపోయినా ఆంగ్లభాష మాత్రం ఇంకా పాతుకొని వుండిపోయిందని వ్యాఖ్యానించారు.

భారత - డేనిష్ సాంకేతిక సహకారం

ఒప్పందం కింద మైసూరులోని తుంగా విద్యాపీఠంలో అభివృద్ధి పథకం అమలు

కొత్తఢిల్లీ, డిసెం 7

భారత-డేనిష్ సాంకేతిక సహకార ఒప్పందము కింద మైసూరు రాష్ట్రములోని తుంగా విద్యాపీఠములో ఒకపథకాన్ని అమలు జరుపుటకు ఒప్పందము జరిగింది.

ఇటువంటి ఒప్పందమే ఒకటి 1963 లో మైసూరు రాష్ట్రములో జరిగింది. దీని కింద మండ్యా జిల్లాలోని పేవరగడ్డా విద్యాపీఠములో ఒక పనిశాల పథకము అమలు జరుపబడింది.

ఈపథకము కింద ఆడవులను కొట్టి భూమిని సాగులోనికి తెచ్చుట, వడ్డసాయ, పశుపోషణలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థులకు సాంకేతిక విద్యాబోధన జరుగుతాయి.

క్రొత్త కోక్ కాలిమికి భిలై మిల్లులో ప్రారంభోత్సవం

భిలై, డిసెంబరు 7

మరొక క్రొత్త కోక్ కాలిమికి భిలై ఉక్కు మిల్లులో ప్రారంభోత్సవము జరిగింది.

మిల్లు, ఉక్కు ఉత్పత్తి శక్తిని పది లక్షల టన్నులను. డి 25 లక్షల టన్నులకు పెంచే ప్రయత్నములో దీని ప్రారంభము ఒక భాగమే.

హిందూస్తాన్ స్టీల్ కంపెనీ అధ్యక్షులు శ్రీ యం. యస్. రావు దీనికి ప్రారంభోత్సవము జరిపారు.

పశ్చిమగోదావరిజిల్లాలో వరిపంట పరిస్థితి

తాడేపల్లిగూడెం, డిసెం 7

పశ్చిమ గోదావరి జిల్లా వరిపత్తు చైర్మన్ శ్రీ వి కె.డి.వి. సత్యనారాయణరాజు పశ్చిమ గోదావరి జిల్లా ఇప్పుడు ఇంతకు పూర్వమువలె రాష్ట్రీ ధాన్యాగారం కాదని పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా నుండి ఖరీఫ్ పంట బయట ప్రదేశాలకు రవాణా కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటేగాని ఈ జిల్లాకు విపత్కర పరిస్థితులు తప్పవని ఆయన అన్నారు. ఈ ఖరీఫ్ పంట జిల్లా దక్షిణ భాగంలో కృష్ణికరముగా ఉన్నది. కాని మెరక భాగమైన ఉత్తరభాగంలో వర్షాభావం వలన ఈ పంట దెబ్బతిన్నదని తెలిపారు.

దుబ్బాకలో స్కూల్ నూతన భవనం

దుబ్బాక, డిసెంబర్ 7

దుబ్బాకలో స్కూల్ భవన నిర్మాణము జరిగి దాదాపు 6, 8మానములు దాటినను ఇంతవరకు విద్యార్థులు కేవలం మూడో కూలిపోవు స్థితిలో ఉన్న అద్దెభవనములోనే విద్యను పొందుచున్నారు. ఇందువల్ల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ప్రాణములు అరిచేత పెట్టుకొని విద్యాభ్యాసంగమును కొనసాగించుచున్నారు. కావున నూతన భవనంలో తరగతులు త్వరగా నిర్వహించే ఏర్పాట్లకు త్వరగా చేయుట మంచిది.

చాంద్ర విశ్వావసు సం॥
మార్గశిర శుద్ధ పూర్ణిమ
రా 10-51 రోహిణి రా 11-20
పవ 3-48 మొ: 5-18 వరకు
పునః తెవ 4-31 మొ: 6-0 వరకు
దత్తాత్రేయ జయంతి-కోర్లపున్నమ
చంద్రి దర్శనం
(శాలివాహనశకము: 17-9-1887)
8-12-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 డిసెంబరు 1965 బుధవారం

—0—

నాగవిద్రోహుల చర్యలు

నాగవిద్రోహులు యిటీవలి చర్యలు తిరిగి అందోళనను కలిగించుచున్నవి. నాగ విద్రోహులు యిటీవలి చర్యలను గూర్చి కొద్ది రోజులక్రిందట పార్లమెంటులో చర్చ జరిగినది; చాలమంది సభ్యులు నాగవిద్రోహుల కార్యకలాపాలపట్ల ఆందోళనను ప్రకటించారు. నాగవిద్రోహుల కార్యకలాపాలను గూర్చి, వారి చర్యలను గూర్చి అందుచున్న వార్తలను గమనించినప్పుడు పార్లమెంటులో వ్యక్తమయిన ఆందోళన సహేతుకముగానే కనుపించుచున్నది. నాగవిద్రోహులు గుంపులు గుంపులుగా తూర్పు పాకిస్తాన్‌లోనికి వేలసంఖ్యలో ప్రవేశించి అక్కడ గెరిల్లా పద్ధతి పోరాటములో శిక్షణను పొంది, అయుధాలను సమకూర్చుకొనడానికి ప్రయత్నాలు జరుపుచున్నట్లు మనకు అందుచున్న వార్తల వలన స్పష్టమగుచున్నది. ఇది చాల తీవ్రమైన విషయము; అయితే యిది క్రొత్త ప్రయత్నము కాదు; నాగవిద్రోహులకు బయటి నుండి, ప్రత్యేకించి పాకిస్తాన్ నుండి సహాయము చాల సంవత్సరాల నుండి అందుచున్నది. కొద్దిరోజుల నుండి ఆగిపోయిన యీ సహాయాన్ని తిరిగి పొందడానికి నాగవిద్రోహులు యిప్పుడు ప్రయత్నాలు ప్రారంభించినట్లున్నది.

తూర్పు పాకిస్తాన్ లో ప్రవేశించడానికొరకని మణిపూర్‌లోని ఉక్రుల్ సబ్‌డివిజన్ నుండి బర్మా సరిహద్దులలోనికి అడుగుపెట్టిన 2 వేలకు మించిన నాగవిద్రోహులను బర్మా ప్రభుత్వము బయటికి తరిమినదని, అందువలన యీ 2 వేలమంది నాగవిద్రోహులు గడచిన కొద్దిరోజులయందు, తిరిగి మణిపూర్‌లోని చెంగ్ నౌపాల్ సబ్ డివిజన్‌లోనికి చొచ్చుకొని వచ్చినారని ఒక వార్త ప్రకటితమైనది. ఈ వార్త విశ్వసనీయ వర్గాల నుండి అందినట్లు గూడ తెలియుచున్నది. చాల రోజుల నుండి నాగవిద్రోహులు మణిపూర్‌లో జరుపుచున్న చర్యలను గురించి అనేక వార్తలు అందినవి గనుక యీ వార్తను విశ్వసింపకపోవడానికి కారణాలు కనుపించడము లేదు. మొత్తానికి కొంత కాలము నుండి నాగవిద్రోహులు తమ కార్యక్రమాన్ని మణిపూర్ కు మార్చివారను సంగతి సందేహానికి తావు లేకపట్టిది. నాగ భూమివలెనే మణిపూర్‌ను గూడ తమ హింసాకృత్యాలతో అశాంతికి, అరాజకత్వానికి ఆలవాలము చేయడానికి నాగవిద్రోహులు జరుపుచున్న ప్రయత్నాలు యెంతమాత్రమునహించరానివి.

ఈ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వము, నాగభూమి, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తగా గమనించి శాంతి భద్రతలను కాపాడడానికి సత్వరమైన చర్యలను తీసుకొనవలసియుండును. మణిపూర్‌ను నాగవిద్రోహుల సహాయముతో మరొక జమ్మూ - కాశ్మీరుగా మార్చడానికి పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలు కుట్రలు పన్నుచున్నవని ఒక వార్త యిటీవల వెలువడినది. పాకిస్తాన్, చైనాలు నిజంగానే నాగవిద్రోహులకు ఆయుధ సహాయముచేసి, వారిని తమ ప్రయోజనాల కొరకు ఉపయోగించుకొనచూచుచున్నవి. ఇన్ని జరుగుచున్నప్పటికిని, నాగవిద్రోహులు సంఘర్షణా విరమణ సంధికి విచ్చల విడిగా భంగము కలిగించుచున్నప్పటికిని మైకేల్ స్కాట్ నాయకత్వాన గల శాంతి సంఘం ప్రభుత్వ ఒక్కమాట మాట్లాడడము లేదు. పాకిస్తాన్, చైనాల ఏజెంట్లుగా విద్రోహము జరుపడానికి, అరాజక కృత్యాలకు సన్నాహాలు చేయుచున్న నాగవిద్రోహులతో యింకను సంప్రదింపులు కొనసాగించినచో యేమి ప్రయోజనము చేకూరగలదో కేంద్ర ప్రభుత్వము పునరాలోచించవలసి యున్నది.

—

పిచోలా సరస్సులో నేపాలు రాజదంపతుల నౌకా విహారం

ఉదయపూరు, డిసెంబరు 7

ఆధిమయినదృశ్యాలకు నిలయమైన పిచోలా సరస్సులో బోటు షికారుకు వెళ్ళిన నేపాలురాజదంపతులను చూచి ఉదయపూరు ప్రజలు హర్షధ్వనాలు చేశారు.

మానవ నిర్మితమైన ఈ మనోహర సరస్సు 14 వ శతాబ్దంలో నిర్మించబడింది. సరస్సుమధ్యలో మనోరాజా జగత్‌సింగ్ 1757లోనిర్మించిన సుందర భవనములో రాజదంపతులు కేళీలు సేవించారు.

ఈ నౌకావిహారం లో ఉదయపూరు మహారాజా, మహారాణీలు నేపాలు రాజదంపతులవెంట ఉన్నారు.

పామర్రిలో డాక్టరు శ్రీ పట్టాభిగారి జన్మదినోత్సవం

పామర్రి, డిసెంబరు 7

లలితాకళా సమితి యాధ్వర్యమున జిల్లా పరిషత్ హైస్కూలులో కీ॥శే॥ మద్రాసు ప్రదేశ్ గవర్నరు, డాక్టరు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య వంతులుగారి జన్మదినోత్సవం జరిగింది. శ్రీ అరిగపూడి పూర్ణచంద్రరావు సభ కధ్యక్షత వహించారు. శ్రీ యేర్లగడ్డ వెంకటార్జునయ్యగారు దైవప్రార్థన చేశారు.

శ్రీయుతులు హెచ్. తిమ్మరుసు, కోగంటి దుర్గాప్రసాదరావు, కె. రాధాకృష్ణరావు, వి హేమా జగదాసు టి, వీరాంజనేయులుగార్లు శ్రీ పట్టాభిగారి ప్రశస్తను దేశసేవను గొనియాడి కొనియాడుదురిచ్చారు.

భారత పారిశ్రామిక అభివృద్ధికి బ్రిటన్ సంతృప్తి

పరస్పరసహకారంతో పరిశ్రమల అభివృద్ధిచేయుటకు సంసిద్ధత

హైదరాబాదు, డిసెంబరు 7

భారతదేశంసాధించిన పారిశ్రామిక అభివృద్ధి తమ హృదయాల మీద చెరుగని ముద్రవేసిందని పరస్పర సహకారముతో భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధికి తాము సంసిద్ధులమనీ భారతదేశంలోని బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనరు స్మిత్ అన్నారు

ఆంధ్రా వాడిజ్య సంస్థ ఏర్పరచిన సమావేశములో ప్రసంగిస్తూ, భారత, పాకిస్తాన్ సంఘర్షణ యెడల బ్రిటన్ ప్రదర్శించిన వైఖరిని భారతదేశము అపార్థంచేసుకొన్నదనీ ఇది తమకెంతో సంతాపకరంగా తయారయినదనీ స్మిత్ అన్నారు.

అందుకు తాము సత్యాన్వేషణ వలసిన అవసరంలేదనీ, తాము తటస్థులుగా ఉండాలనే ప్రయత్నించామనీ బ్రిటిష్ వైఖరిని వివరిస్తూ ప్రధాని విల్సన్ కూడా ప్రకటనచేశారని విరన్నారు.

ఉభయ దేశాలమధ్య పొడమిన అభిప్రాయ భేదాలు త్వరలో సమసిపోతాయన్న ఆశాభావాన్ని స్మిత్ వ్యక్తపరిచారు.

శాంతికావుంక భారతానికి ఇరుగుపొరుగు రాజ్యాల పీడ

విచారకరమని భారత రాష్ట్రపతి వివరణ

బెంగుళూరు, డిశం 7

శాంతియుత సహజీవనాన్నే వాంఛించే భారతదేశం ఇరుగుపొరుగు దేశాల సవాలును ఎదుర్కొనవలసి వచ్చినందుకు తామెంతో విచారిస్తున్నామని భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

అనుబంధ విశ్వవిద్యాలయాల కొలిస్తానకోపన్యాసాన్నిస్తూ గౌరవ్యక్తి భారత-పాకిస్తాన్ సంఘర్షణను ఉటంకించి, రెండుదేశాల మధ్య ఏర్పడిన అగాధాన్ని పూడ్చుటకు భారతదేశం కృషి చేస్తున్నదని చెప్పారు.

ముప్పైన్నాలుగు ఎడుగవంతటి కల్లోల పరిస్థితులను భారతదేశం ఎదుర్కొనవలసి వచ్చిందని చెబుతూ, దాన్ని చూచి మనస్థయిర్యాన్ని కోల్పోవలదని ప్రజలను హెచ్చరించారు.

మానవునిలోని అనురాగం, అర్థం చేసుకోగల శక్తిలో మనం విశ్వాసముంచాలి. మనకు విశ్వాసమే ఉంటే, ఈకల్లోలిత పరిస్థితినిఎదుర్కొని ఉత్తమ ప్రపంచాన్ని నిర్మించగలమని రాష్ట్రపతి అన్నారు.

....—

ముడిఇనుము ఉత్పత్తిలో ఆంధ్ర వెనుకంజ

న్యూఢిల్లీ, డిసెం 7

ఈసంవత్సరం సెప్టెంబరు మాసంలో 1,978,000 టన్నుల ముడిఇనుము ఉత్పత్తి అయినట్లు గనులశాఖ ప్రకటించింది.

ఆనవరిమండి సెప్టెంబరువరకూ ఉన్న మధ్యకాలంలో మొత్తం 1 69,61, 000టన్నుల ముడిఇనుము ఉత్పత్తి అయినదనీ, ఇది గత సంవత్సరపు ఉత్పత్తికంటె నూరింట 9వంతులు అధికమనీ అంచనా వేయబడింది.

సెప్టెంబరు మాసంలో ఒరిస్సాలో 5,58,000టన్నులు ఉత్పత్తి అయింది. మరే రాష్ట్రాలోనూ ఈమాసములో ఇంత అధికోత్పత్తి జరుగలేదు. ఇదే మాసములో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో అయిన మొత్తం ఉత్పత్తి 47,000 టన్నులు మాత్రమే!

—

అన్ని రంగాలలోనూ పాకిస్తాన్‌వే కాల్పుల విరమణ ఉల్లంఘన

కొత్తఢిల్లీ, డిసెంబరు 7

రాజస్థాన్‌లోని సాయా స్థావరంవద్ద 5వ తేదీన పాకిస్తాన్ సేనల సంచలనము అధికంగా కనిపించింది. కొంతదూరం నెట్టువచ్చిన పాకిస్తాన్ సైనికులు భారత బలాలను చూచి వెనుతిరిగి పోయారు.

లావాలో రంగంలో కూడా పాకిస్తాని సైన్యాలు భారత స్థావరాల మీద కాల్పులు జరిపాయి.

జమ్ము-కాశ్మీరులోని కెరాన్, పూంచి, మెంధార్, గలూతీ, జాంగర్ రంగాలలో డిసెంబరు 3-4 తేదీలలో పాకిస్తానీయులు కాల్పులు జరిపారు.

కార్గిల్, పోతీపీర్ కనుమ, పూంచి రంగాలలో కందకాలు ప్రవేశపెట్టి తమ స్థావరాలను పాకిస్తానీయులు బలపరచుకొంటున్నారు.

సిక్కిం-టిబెట్ సరిహద్దులో చైనా రోడ్లనిర్మాణం

గాంగ్టక్, డిసెంబరు 7

టిబెట్‌లోని చుంబీకనుమను సిక్కిం టిబెట్ సరిహద్దును కలుపుతూ లారీలు నడువదగిన 12మైళ్ళరోడ్డును చైనావారు నిర్మించారు. ఈ విషయాన్ని సిక్కిం మహారాజా ప్రతినిధులుగోష్ఠిలో వెల్లడించారు.

ఈ రోడ్డును 5-6నెలలలో నిర్మించారని ఇంకా సరిహద్దు ప్రాంతాలలో ఏవో క్రమ్యశాలు కొనసాగిస్తున్నారని కూడా మహారాజా చెప్పారు.

చైనావారు పెద్దయెత్తున దాడి చేస్తారని తాము భావించటంలేదనీ, అడపాదడపా కవ్వింపుచర్యలు జరుపవచ్చని మహారాజా అన్నారు.

బెండలచెరువుకు గండ్లు

దేవరకొండ, డిసెంబరు 7

దేవరకొండ, చెన్నారం గ్రామ శివార్లమధ్యలో "బెండలచెరువు" ఉంది. పూర్వము ఈచెరువు కింద దేవరకొండ చెన్నారం, మర్రిపల్లి, దోనియాల, కొలుముంతల పహాడ్ గ్రామాలు పొలములు సేద్యమయ్యేవి. దీనివల్ల వారు, ఉన్నవారునిరు ఈ చెరువులోకి వచ్చిపడుతుంది. ప్రస్తుతం ఈ చెరువుకు గండ్లుపడి శిథిలావస్థలో ఉంది. ప్రభుత్వము ఈ చెరువును బాగుచేయించినచో యిచ్చకములకుపైగా సేద్యమవుతుందని తెలుస్తున్నది.

డోగ్రాయ్‌లో భారత సైనికుల వీరోచిత పోరాటం

అగ్రగామి స్థావర ప్రాంతం.

డిసెంబరు 7

ఇటీవల పాకిస్తాన్‌లో సంభవించిన సంఘర్షణ సందర్భంగా డోగ్రాయ్ గ్రామములో జరిగిన పోరాటములో భారత సైనికులు అపూర్వ ధయిర్య సాహసాలు ప్రదర్శించి మన విజయం పాడించారు ఇక్కడ మన సైనికులకు వాయుశక్తి వహించిన అధికారి ఒకరు వీరులవలె మనం ధయిర్యముగా పోరాడుచూ ప్రాణాలు బలిపెట్టవలసివస్తే మనం చివరి తుదా వరకూ పోరాడుతూ డోగ్రాయిలోనే ప్రాణాలు విడుద్దాం. విజయమో వీరస్వర్గమో డోగ్రాయ్‌లోనే తేల్చుకుందాం, అని ఉద్ఘాటించారు. నాయకుని ఉద్బోధ మూలముగా సైనికులు ఉత్తేజితులయ్యారు.

గ్రౌండ్ టాంక్ రోడ్డుకు వెళ్ళే దారిలో ఇచ్ఛోగిల్ కాలువ గట్టున ఉన్నది డోగ్రాయ్ పట్టణం. ఇక్కడ ఇండ్లన్నీ ఇటుకలూ, కాంక్రీటుతో కట్టారు. పట్టణం చుట్టూ కందకాలు తవ్వారు. ఊరిచుట్టూ కాంక్రీటుతో కట్టిన బురుజులు ఎంతో కట్టుదిట్టంగా నిర్మించిన బంకర్లు కొల్లలుగా వున్నాయి. పాక్‌పదాతిదళం, శతఘ్ని దళం ఈ బురుజులలో నుంచి భారత సైనికులపై కాల్పుల సాగించాయి. ఈ రంగములో భారత సైనికులు శత్రువుల తీవ్రపతి ఘటనను ఎదుర్కొనవలసి వచ్చింది.

సెప్టెంబర్ 21వ తేదీ అర్ధరాత్రి మన సైనికులు కొంతమంది మరో పక్కనుంచి వచ్చి పాక్ సైనికులపై ఎదురుదాడి జరిపారు- అదే సమయంలో జాట్ రెజిమెంటుకు చెందిన సైనికులు చుట్టుదారినవచ్చి డోగ్రాయ్‌పై ఈశాన్య వైపు నుంచి దాడి జరిపారు. అర్ధరాత్రి జరిగింది పోరాటం. డోగ్రాయ్ చుట్టూ పాక్ సైనికులు పెట్టిన నుంచి గనులపై మనసైనికులు పెద్దయెత్తున శతఘ్నులతో, మరతుపాకులతో కాల్పులుజరిపారు. ఈ పోరాటంలో సైనికాధికారులు, సైనికులు యావన్మంది అసాధారణమైన ధయిర్య సాహసాలు ప్రదర్శించి విజయం సాధించారు. ఈశాన్యం వైపు నుంచి దాడిజరిపిన భారత సైనికులకు నాయకత్వం వహించిన లెఫ్టినెంట్ కర్నల్ డి. హేడె అపూర్వ ధయిర్య సాహసాలు ప్రదర్శించి, యితర సైనికులకు మార్గదర్శకులయి వీరోచితముగా పోరాడినందుకు మహావీర చక్ర పతకం లభించింది.

ఈ పోరాటములో మేజర్ అశారామ్ త్యాగి ప్రదర్శించిన పరాక్రమం అపూర్వం. శత్రువులు పెద్ద యెత్తున కాల్పులు జరుపుతున్నా లెక్కచేయక పురోగమించారు. మూడు పాక్ టాంకులు నిప్పులు చెరుగుతూ ముందుకు వస్తున్నాయి. మేజర్ త్యాగి, శత్రువుల కాల్పుల మూలముగా గాయాలు తగిలినా లెక్కచేయకుండా, ముందుకువెళ్ళి శత్రువులను పరిమార్చి ఆ మూడు పాక్ పట్టన్ టాంకులను పట్టుకున్నాడు. ఆయన చివరి తుదా వరకూ పోరాడుతూనే ఉన్నాడు. లక్ష్యం సాధించిన తర్వాత తృప్తిగా ప్రాణాలు విడిచారాయన. కెప్టెన్ హోదాగల మరో యువ సైనిక శాఖ అధికారి కూడా యిదే విధమయిన ధయిర్య సాహసాలు ప్రదర్శించి శత్రువులు పెట్టిన మందుగనులపైగా నడిచి వెళ్ళి పాక్ సైనికుల బురుజులను ధ్వంసం చేశారు- మరో జూనియర్ కమీషన్డ్ ఆఫీసరు శత్రువుల శతఘ్నిశాల్పులను లెక్కచేయకుండా ముందుకు వెళ్ళి చేతిబాంబులు విసిరి పాక్ సైనికుల బురుజులను, అందులోని పాక్ శతఘ్నులనూ ధ్వంసముచేశారు. ప్రతి సైనికుడూ ఒక మహా వీరుడులా పోరాడాడు. ఈ రంగంలో మన సైనికులు వీరోచితంగా పోరాడి విజయం సాధించారు. సెప్టెంబరు 23వ తేదీ తెల్లవారు జామున 3 గంటల 30 నిమిషములకు డోగ్రాయ్ మన సైనికులకు వశమైంది. ఆ తరువాత పాక్ సైనికులు డోగ్రాయ్‌ని తిరిగి వశపర్చుకోవాలికి అనేక సార్లు ప్రయత్నించారు- కాని వారి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. డోగ్రాయ్ మన సైనికుల వశమైంది.

జీవిత బీమాసంస్థ నిజామాబాద్ విభాగ సిబ్బందికి బహుమతులు

నిజామాబాదు, డిసెం 7

జీవిత బీమాసంస్థ డివిజన్‌లో మేనెల జరుగ్రి. వి. రాము ఆధ్వర్యంలో ఇటీవల 1965-సం వత్సరము జూన్-జూలై మాసాల కాలంలో జరిగిన బిజినెస్ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులు ఏజెంట్లకు బహుమతులు పంచిపెట్టారు.

ముఖ్యమంత్రితో ఎన్.జి.ఓల ప్రతినిధి వర్గ సమావేశం

హైదరాబాద్, డిసెం 7

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాల్గవ తరగతికి చెందిన సిబ్బంది ప్రతినిధివర్గం ఈనెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలిసి వారికి వెంటనే తాత్కాలిక సహాయమును కలుగచెయ్యాలని అభ్యర్థించారు. పే కమిషన్ విషయమై వారి అభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి నివేదించుకొన్నారు.

ప్రస్తుత క్లిష్ట ఆర్థిక పరిస్థితిలో వెంటనేవారికి సహాయము ఇవ్వించుటకు తాము నిస్సహాయులుగా ఉన్నామని తమ సానుభూతిని ముఖ్యమంత్రి వారికి వ్యక్తపరిచారని ప్రతినిధి బృందములోని ఒకరుచెప్పారు. ముఖ్యమంత్రి డిసెంబర్ 15వ తేదీ తదుపరి మరల ఒకమారు కలువమని వారికి సలహా నిచ్చి పంపారు.

....

భారత్‌కు రావడానికి అబ్దుల్ గఫార్ ఖాన్ అంగీకారం

న్యూఢిల్లీ, డిసెం 7

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భారతదేశానికి తగు ఆహ్వానమైన సమయములో తప్పక రాగలనని తెలిపారు.

శ్రీ పెదా ఇంకా ఇతరులు అడిగిన ప్రశ్నకు బాధపూర్వకమైన సమాధానమిస్తూ విదేశ సంబంధాల డిప్యూటీమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోకసభలో ఈ సమాచారాన్ని వెల్లడించారు.

రాజేంద్రప్రసాద్ జయంతి

హైదరాబాదు, డిసెం 7

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సయాజీరావు విద్యార్థి సంఘము తరపున శ్రీమతి హేమలత అధ్యక్షతలో కీ॥శే॥ డా॥ రాజేంద్రప్రసాద్ జయంతి జరుపబడినది.

శ్రీ టి. పార్థసారథి లాజేంద్ర ప్రసాద్ జీవితానికి చేసిన సేవను వివరించారు. విద్యార్థులు వారాయణ, చిత్రాలు పాట్లాడిరి.

మహారాష్ట్రలో పన్నుల హెచ్చింపు

11.18 లక్షల అదనపు ఆదాయం

నాగపూర్, డిసెం 7

ప్రస్తుతం ఉన్న రిపన్నుల చట్టాలను సవరించి పన్నులు హెచ్చించడంద్వారా 11.18 లక్షల అదనపు ఆదాయము ఆర్జించేందుకు అనువుగా మరో రాష్ట్ర పన్నుల చట్టాల సవరణ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. కాంబెడే ప్రవేశపెట్టారు.

—....

జంటనగరాలలో గోధుమల సప్లయి

హైదరాబాద్ డిసెం 7

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో ప్రభుత్వ కంట్రోలు కింద ఉన్న దుకాణాలకు మొదటి పక్షం రోజులకు సరిపోతే గోధుమలు యివ్వబడుతున్నవనీ, డిసెంబరు మొదటి రెండు వారాల నిమిత్తం సరస ధరల దుకాణాల కొరకు గోధుమల పూర్తి కోటా యివ్వబడుతున్నదనీ హైదరాబాద్ జిల్లా కలెక్టరు ఒక ప్రకటన చేశారు. ఆయా సందర్భాన్ని బట్టి నెలలోని మొదటి రెండు వారాల కొరకు పూర్తి కోటా గోధుమలను కార్డులున్న వారు తీసుకోవచ్చును. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో గోధుమల రేటులు దర కిలో గ్రాముకు 64 పైసలు, కంటోన్మెంటు ప్రాంతంలో ఒక కే. జీ. కి 65 పైసలు.

ఆంధ్ర విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులు

కేంద్ర విద్యామంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చించాలని భారత ప్రధాని సూచన

న్యూఢిల్లీ, డిసెం 7

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన యూనివర్సిటీల సవరణ చట్టాలవల్ల ఏర్పడిన పరిస్థితిగూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కేంద్ర విద్యామంత్రి శ్రీ దాస్లాలు మరికొంత చర్చించాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సూచించారు. తనమనస్సు ఇప్పటికీ క్లిష్టముగా తయారైనదని అన్నారు.

సభవారి దృష్టికి తెచ్చే తీర్మాన చర్చలో కలుగజేసుకొని భారత ప్రధాని ఈ విషయాన్ని చెప్పారు.

రాష్ట్రములోని మూడువిశ్వవిద్యాలయాల చట్టాలకు ఉద్దేశించబడిన సవరణ బిల్లులు విశ్వవిద్యాలయాల స్వయము ప్రతిపత్తికి విఘాతము కల్పిస్తాయని అంతర్విశ్వ విద్యాలయాల బోర్డు అభిప్రాయ పడిందని విద్యామంత్రి సభ్యులకు వివరించారు.

విశ్వవిద్యాలయాలకు ఆదేశాలిచ్చే అధికారాన్ని, విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయుల తొలగించే అధికారాన్ని ప్రభుత్వము చేపట్టడము యెడల అంతర్విశ్వవిద్యాలయాల బోర్డు ఎంతో ఆందోళన చెందుతున్నదని శ్రీ లాగ్లా చెప్పారు.

శాసనముచేసి దానిని అమలుజరిగేటట్లు చూచిన యెడల ఆహార కొరత వుండదని నా అభిప్రాయం.

అనంతపురం ఇట్లు,
ఎన్. శాయిబాబ్
తిలక్‌నగర్ రోడ్డు దుస్థితి

అయ్యా!

నగరంలో దాదాపరకు రోడ్ల గురించి ప్రభుత్వము తగిన యేర్పాట్లు చేయుట లేదని నా దృఢ విశ్వాసము. ముఖ్యముగా యూనివర్సిటీ రోడ్డు, సల్లకుంటసమీపమునగల అంబర్ పేటకు వెళ్ళే రోడ్డు (అనగా) తిలక్‌నగర్ మీదుగా వెళ్ళే రోడ్డు దుస్థితి చెప్పవలసిగా కుండా యున్నది ఈమధ్యనే రాళ్ళపోల వసతులు చాలా కష్టతరముగా నున్నవి. ఇంతకుముందు బండ్లు, రిక్షాలు, ఎక్కో బోల్తా పడినవి ఇంజనీర్లాళాల సమయములో ప్రజలు పడే బాధలు చెప్పకరంగాదు ఆవ్యందుకుమనమున్నిపాలిటీవారు ఇంతకుముందు, ఇప్పుడు కూడ కొంత పొడిమట్టిని తెచ్చిపోస్తున్నారు. కాని అవి వరదలవలన కొట్టుకొని పోయి యథాప్రకారం గుంటలే తేలుచున్నది. కొన్నికొన్ని రాతిముక్కలుకూడాడుకు వెళ్ళివచ్చు ప్రజలు ఆ రోడ్డు ప్రక్కల గోతులలోపడుటకూడ సంభవించుచున్నది. పగలు ఎడ్లబండ్లు రిక్షాలు వగైరా బోల్తా కొట్టడము, రాత్రిళ్లు మనుషులు గోతుల్లోపడటము బహుశా అందరికి తెలిసిన విషయమే.

మరియు విద్యుద్దీపాల పరిస్థితి చెప్పనలవి గాదు. బలుబులు పూగటము దట్టమైనగాలికి క్రిందపడి పగలటము, లైట్లు రెండు గంటలకొకమారు ఆగిపోవటము యెల్లప్పుడు జరుగుచునే యున్నవి. ప్రభుత్వమువారేగాని, బస్తీ కౌన్సిలర్ లేగాని యెవరు పట్టించుకున్నట్లు లేదు ఇకపయినా ప్రజలు యిబ్బందులు తొలగిస్తే బాగుంటుంది.

తిలక్‌నగర్
హైదరాబాద్ 4 ఇట్లు
సి. పాండురంగాచారి.

వరంగల్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరి అక్రమాలు

అయ్యా! పై లైబ్రరికి నేను తెల్లించిన డిపాజిట్టు ఐదు రూపాయలను వాపస్ యివ్వవలసినదిగా 10-8-1965వతేదిన లైబ్రరి, అధికారికి దరఖాస్తు పెట్టుకొని యుంటిని. అప్పుడు వారు, వ్యయంగానాతో - "ఇప్పుడు వెంటనే డబ్బుఇవ్వడానికి వీలు పడదు; పది పదహేను దినములలో తప్పనిసరిగా పంపిస్తాము- ఎం. ఓ ద్వారా; మీరు మీ అడ్రస్ వ్రాసివ్వి వెళ్ళండి" అన్నారు. అలాచేశాను. తర్వాత ఇక్కడకు (నిజామాబాద్ జిల్లా - ఎడ్పల్లి) వచ్చిన విమ్మట పదుసార్లు ఉత్తరాలు వ్రాసి అధికారి (లైబ్రరియన్)గారి కార్డుల ద్వారా రిమైండ్ చేశాను. కానిఅతి గతి లేదు. తర్వాత 28-10-65 తేదిని రిజిస్టర్డు లెటర్ ద్వారారిమైండ్ చేశాను. తిరుగు రసీదయితే అసిస్టెంట్ లైబ్రేరియన్‌గారి హస్తాక్షరాలతో వచ్చింది. కాని యింతవరకూ ఫలితం శూన్యం.

ఇలాంటి చిన్న విషయములోనే అధికారులు ఉద్యోగస్థులు అక్రమాలకు పాల్పడుతూ వుంటే, దేశం యెంత బాగుపడే స్థితికొచ్చిందో-ఊహించుకోవచ్చుగదా!

పై లైబ్రరీ

డక్కాలోని భారత హైకమీషనర్ సిబ్బంది తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెం 7

డక్కాలోని భారత డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయ సిబ్బందిని తగ్గించి స్వదేశానికి పిలిపించుకొనుటకు భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది. నేడు లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ యీ విషయం తెలిపారు.

24 వ ఆంధ్ర నాటక కళాపరిషత్తు

నాటక - నాటిక పోటీలు

రవీంద్ర భారతిలో

డిసెంబరు 9 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు

తొమ్మిది నాటకాలు, పది ఏకాంకికలు, "దశరథ" దశప్రాణాభినయాలు, ప్రత్యేక నృత్యప్రదర్శనలు ఏర్పాటుచేయబడినవి.

రేట్లు: సీజన్: రూ. 25/- 15/-
ప్రతిరోజు: రూ. 5/- 3/- 2/-

వివరాలకు: ఆహ్వానసంఘ కార్యాలయం, కళాభవన్ హైదరాబాద్-4, ఫోన్: 34676.

(Kuchi)

"దేశాభిమానం మాకు కద్దని వట్టి గొప్పలు చెప్పుకోకోయ్!"

—ఆణి ముత్యంలాంటి ఈ ప్రబోధాన్ని చ్చారు మహాకవి గురజాడ.

ఆ ప్రబోధాన్ని అమలు జరుపుతూ ఆంధ్ర సినీ కళాకారులు

ఎస్. వి. రంగారావు, కాంతారావు, రాజనాల, మిక్కిలినేని, ధూళిపాళ్ళ, పద్మనాభం, ముక్కామల, సత్యనారాయణ, శ్రీమతి లక్ష్మీరాజ్యం, కుమారి దేవిక, శ్రీమతి రాజసులోచన, కుమారి గీతాంజలి.

శ్రీ ఎన్. టి. రామారావు ఆధ్వర్యాన

జాతీయ రక్షణనిధి, జవానుల సంక్షేమనిధినేకరిస్తూ ఆంధ్రలో అనేకపట్టణాలలో పర్యటించి-

9-12-65 తేదీ గురువారం సికింద్రాబాద్‌లో,
10-12-65 తేదీ శుక్రవారం హైద్రాబాద్‌లో

ముఖ్యవీధులలో మిమ్మల్ని యాచించ వస్తున్నారు; వారికి క్రమశిక్షణతో స్వాగతమిచ్చి, దేశభక్తిని, త్యాగశీలాన్ని ప్రదర్శించడం మీ కనీస ధర్మం.

11-12-65 శనివారం రాత్రి 7 గంటలకు

నిజాం కాలేజి గ్రౌండ్సులో

భారత ప్రధాని, గౌరవనీయ

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి

సమక్షంలో

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖా మాత్యులు

గౌ॥ శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షతను

జయం మనదే

వినోద, ప్రబోధాత్మక ప్రదర్శనలిస్తారు.

జై హింద్! జై జవాన్! జై కిసాన్! జై భారత్!!

స్థలవివరాలు:
మహేశ్వరి పిక్చర్స్, సికింద్రాబాద్.

హైదరాబాద్-ఎ

గురువారం డిసెంబర్ 9

(406.మీ 740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి కిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంజలి (విజయవాడ నుండి కిలే) 7-30 యామర్తి వరలక్ష్మి 7-45 సంగీతం శిక్ష 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్; 2-10 ఉ-వా, 2-20 వి. జి. జోగ్; వయోలిన్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానికప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుకాంక్షం, 6-30 వ్యవసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్షధరలు, 7-30 చతురంగం (విజయవాడ నుండి కిలే), 7-45 రాగం, తానం, పల్లవి; మంచాల జగన్నాథరావు: వీణ 8-30 ఢిల్లీ నుండి కిలే 8-45 విరామ సంగీతం, 8-50 పార్లమెంటులో నేడు. 8-55 వస్తుకాంక్షం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం (మద్రాస్ నుండి కిలే) 10-00 అమీర్ ఖాన్: ఖయాల్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

(89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎవలె 9-00 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాదు ఎవలె, 1-00 యామర్తి వరలక్ష్మి 1-30 హైదరాబాదు ఎవలె 2-10 యామర్తి వరలక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 హైదరాబాదు ఎవలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవలె. 8-30 శ్యామశాస్త్రి కీర్తనలు ఎన్. సి. సత్యనారాయణ 8-50 హైదరాబాద్ ఎవలె 9-15 ఫోకన్, 9-30 హైదరాబాదు ఎవలె, 10-00 ఎన్. గోపాలరత్నం 10-30 హైదరాబాద్ ఎవలె, 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని. 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ. 7-45 షేక్ మస్తాన్ సాహెబ్, షేక్ చిన మస్తాన్ సాహెబ్: క్లారినెట్ 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 వోలేటి వెంకటేశ్వర్లు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం హైదరాబాద్ నుండి కిలే) 1-00 షేక్ మస్తాన్ సాహెబ్ షేక్ చిన మస్తాన్ సాహెబ్: క్లారినెట్ 1-30 అం-వా. 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి (హైదరాబాద్ నుండి కిలే) 5-50 కాలవిహార్ (హైదరాబాద్ నుండి కిలే) 6-00 అం-వా, 6-05 హైదరాబాదు ఎవలె 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 వస్తుకాంక్షం (హైదరాబాద్ నుండి కిలే) 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్షధరలు, 7-30 చతురంగం (విజయవాడ నుండి కిలే), 7-45 రాగం, తానం, పల్లవి; మంచాల జగన్నాథరావు: వీణ 8-30 ఢిల్లీ నుండి కిలే 8-45 విరామ సంగీతం, 8-50 పార్లమెంటులో నేడు. 8-55 వస్తుకాంక్షం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం (మద్రాస్ నుండి కిలే) 10-00 అమీర్ ఖాన్: ఖయాల్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.



సిమ్లాలో అక్టోబరు 20 వ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు ప్రారంభోత్సవం జరిపిన నన్నటి చిత్రం.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు హైద్రాబాదు

ఫోన్: నెం. 62262

హైదరాబాదు, డిసెంబరు 7

కంటిలు కె॥	85-00 90-00
ఎర్రకందులు చిన్నవి	72-00 80-00
పెసళ్ళు	85-00 90-00
మినుములు	79-00 82-00
శనగలు	110-00 150-00
ఉలవలు	60-00 62-00
వెల్లం	48-00 56-00
సజ్జలు	
తైదలు	60-00 62-00
మిర్చి	250-00 330-00
చింతపండు	150-00 260-00
ఉల్లిగడ్డ	20-00 32-00
బన్నీగోధుమలు	130-00 140-00
ఎర్రగోధుమలు	105-00 110-00
మక్కగోధుమలు	115-00 120-00
శరబతిగోధుమలు	135-00 140-00
కుసువలు	103-00 106-00
నువ్వులు	165-00 205-00
ఇలాతిపల్లు చి॥	
ఇలాతిపల్లు పెద్దది	
అముదాలు	100-00 105-00
పత్తిగింజలు	68-00 70-00
పెద్దకందిపప్పు	121-00 125-00
చిన్నకందిపప్పు	110-00 115-00
మినుప పప్పు	95-00 103-00
పెసరపప్పు	114-00 118-00
శిశనగపప్పు	100-00 103-00
ధనియాలు	170-00 220-00
వేరుశెనగపప్పు కిం॥	168-00 178-00
వేరుశెనగకాయ	100-00 115-00
ఎల్లిగడ్డ	35-00 55-00
ఇలాతికాయ	105-00 115-00

బెంగాలులో 44 మంది ఉపాధ్యాయుల నిర్బంధం

కలకత్తా, డిసెంబర్ 7

కళాశాలలోనూ, స్కూళ్ళలో మానివేసున్న 44 మంది ఉపాధ్యాయులను రాష్ట్రప్రభుత్వం దేశరక్షణ నిధి ధనల క్రింద అరెస్టుచేసి గతనవంబరు మాసం నుండి జైలులో ఉంచినదని రాష్ట్ర శాసనసభలో హోం శాఖ ఉపమంత్రి వెల్లడించారు.

పల్కుమావె	33-50 33-75
పసుపు గోలా	100-00 138-00
పసుపు కాడి	80 00 105-00

నేటి రాత్రి

అనమాన నటనానైపుణ్యాన్ని శ్రీకరించిన చిత్రం

ప్రైడ్ ఆఫ్ ఆసియా ఫిల్మ్స్:

"సాత్ సముందర్ పార్"

తా॥ దారాసింగ్, అమిత, జోగిందర్, రామ్‌కుమార్, కమల్ మెహర, ఉల్లాస్.

దర్శకత్వం: సంగీతం:
మహమ్మద్ హుసేన్ చిత్రగుప్త

రాయల్ ప్రకాశ్
హైదరాబాద్ హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

10-12-65 నుండి

మనోహర్ - సికింద్రాబాద్

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

24 వ సంయుక్త వారం

నేడే చూడండి



ఆటలు: 2-00, 6-00, 9-45.

మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

9 వ సంయుక్త వారం

అంజలీదేవి సమర్పించు:
గిన్నీ ప్రొడక్షన్స్ వారి:

సతీ సక్కుబాయి

తా॥ అంజలీదేవి, రంగారావు, గుమ్మడి, కాంతారావు, రేలంగి, సూర్యకాంతం, గిరిజ.

దర్శకత్వం:
వేదాంతం రాఘవయ్య

సమర్పణ:
ఆదినారాయణరావు

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

భారత్ టాకీస్ - మహబూబ్‌నగర్

శ్రీనివాసమహల్ - ఖమ్మంమెట్

అశోక్ - నిజామాబాద్ లో

—జాతీ రిలీజ్

ప్రేక్షకులచే థియేటర్లు నిండిపోవుచున్నవి...

దీపక్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: సంగీతం:
వేదాంతం రాఘవయ్య విశ్వనాథన్ రామమూర్తి

పాటలు: మాటలు:
సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ ఆచార్య ఆత్రేయ

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, దేవిక, పద్మనాభం, గీతాంజలి.

12వ సంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: సంగీతం: పర్యవేక్షణ:
ఎ. సంజీవ్‌రావు కె. వి. మహాదేవన్ ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, వాసంతి, చలం, చదలవాడ, అల్లు రామలింగయ్య.

సెలెక్ట్ బొల్లారమ్ ఆటలు: 2-30, 6-00, 9-30
రాహుల్ మహల్ మలక్‌పేట్ ఆటలు: 6-00, 9-30

మరియు తీరందాజ్ కరీంనగర్, శ్రీకృష్ణ సూర్యాపేట, వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మంమెట్

10-12-65 శ్రీరామటాకీస్ - కొత్తగూడెం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

మీ మనోఫలకంలో నిలిచే మహత్తర గాథా చిత్రం

ఉత్తమ చిత్రాన్:

* దోదిల్ *

నిర్మాణం: దర్శకత్వం: సంగీతం:
ఎన్. సి. సిప్పి హృషీకేశ్ ముఖర్జీ హేమంత్‌కుమార్

తా॥ రాజశ్రీ, విశ్వజిత్, ప్రాణ్, మెహమూద్, ముంతాజ్.

ప్యాలెస్ (థియేటర్-మ్యాగ్నిఫిషెంట్) హైదరాబాద్

అంజలి (థియేటర్ డీలర్స్) సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు తీరందాజ్ గుల్బర్గా, విక్టర్ ప్యాలెస్ నిజామాబాద్, నాజ్ నర్సాపూర్

మనం మన కార్మికులను చూచి గర్విస్తున్నాము. వాళ్లు దేశ అభివృద్ధికి, దేశరక్షణకు అవసరమయిన సామగ్రిని యంత్రముల సహాయంతో తయారు చేస్తున్నారు. యుద్ధము యిప్పుడు ఆగిపోయినప్పటికి పాకిస్తాను, చైనాలనుండి మన స్వాతంత్ర్యానికి భంగము కలిగే ప్రమాదం వుందని వారికి తెలుసు. అవును నిజమే. మన కార్మికులు దేశానికి సేవ చేస్తున్నారు! మీరు చేస్తున్నారా?

భారత దేశం ఒక్కటే
భారత ప్రజలు ఒక్కటే

DA 65/F 8

4వ సంయుక్త వారం

ప్రేక్షకుల తన్మయులు జేసే పాటలతోనిండిన ప్రణయ గాంధాత్రం ఫిల్మాలయ సమర్పించు రొనోఫిల్మ్స్:

తూహి మేరి జిందగి

తా: 5- మాతనసటులు: దేవ్ ముఖర్జీ. నివేదిత, సలోమి, దర్శన్, లజ నిన్హా, అమర్, జాగీర్దార్.

నిర్మాత: ఎస్. ముఖర్జీ

రచన, సంగీతం: దర్శకత్వం: రానోముఖర్జీ

అశోక్ - హైదరాబాద్
ప్యారడైజ్ - నిం॥దరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

క్షేత్ర సమాచారం

80 శాతం ఎక్కువ దిగుబడి నిచ్చే సంకరజొన్న

వర్షాధారంలో పండిస్తే హెక్టారుకు 2240 కిలోల (ఎకరాకు 2వేల పౌన్లు) భాన్యాన్ని, నీరుపెట్టి పండిస్తే హెక్టా 4480 కిలోల (ఎకరాకు 4వేల పౌన్లు) భాన్యాన్ని ఇవ్వగల "సి.ఎస్.హెచ్-10" అన్న నరికొత్త సంకరజొన్న రకం విత్తనాలను ఇటీవలదేశమంతటా విడుదల చేశారు.

4వ సంయుక్త వారం

శివశక్తి మూవీస్:

పక్కలో బల్లెం

(తెలుగు)

నిర్మాత: డి. బి. నారాయణ

దర్శకత్వం: యస్. ఆర్. పుట్టన్న

సంగీతం: కోదండపాణి

ప్రభాత్ మనోహర్
హైదరాబాద్ నిం॥దరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

మార్కండేయ-వరంగల్
శ్రీకృష్ణమహాల్ -నాగార్జునసాగర్
-ఈస్టిండియా రిలీజ్

10-12-65 శుక్రవారం మ॥ 12-30కు ప్రారంభం

అడుగడుగునా అత్యంత ఆసుమానాస్పదములతోనిండిన అపరాధ పరిశోధక చిత్రం

ఎన్. ఎన్. సిప్పీస్:

* గుమ్నామ్ *

(ఈస్టుమన్ కలర్) (వయోజనులకు మాత్రమే)

తా॥ నందా, మనోజ్, ప్రాణ్, హెలెన్, మదన్‌పురి, ధుమల్, తరుణ్‌బోస్, మన్‌మోహన్, హీరాలాల్, మహమూద్.

దర్శకత్వం: రాజా నవాతే

సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్ ప్యారడైజ్-నిం॥దరాబాద్
మరియు రీగల్-వారంగల్ రమేష్-నిజామాబాద్
-విజయ రిలీజ్

10-12-65
మ॥ 12-30కు విడుదల

మామూలు ఆటలలో

ఉన్నత కుటుంబాలలో జరిగే నిజాయితీని చిత్రీకరించబడినది

దిమిస్టరిస్ ఆఫ్ ప్యారిస్

(డ్యాలిస్కోప్) (ఈస్టుమన్‌కలర్)

తా॥ జీన్‌మారిస్, డానిరాబిన్

ప్రభాత్- హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30
(Trupix)

Edited printed and published by N. Narotham Reddy M.A. for the Golkonda Publicat ion Ltd Hyderabad A. P.

ఖరీఫు పంటకయితే జులై-15 తేదీ ముందుగాను వేసవి పంటకయితే మార్చి మొదటివారంలోనూ "సి.ఎస్. హెచ్-10" రకము విత్తనాలను నల్లగొండ జిల్లాకు విత్తనాలను సమోదు చేయబడిన వ్యాపారస్తుల నుండిగాని ఢిల్లీలోని "నేషనల్ సీడ్స్ కార్పొరేషన్" వారి నుండిగాని పొందాలి. అంతేకాని రైతులు ఈ విత్తనాలచల్లి పండించిన ధాన్యము నుండి మాత్రం విత్తనాలు ఎన్నుకోరాదు.

"సి.ఎస్.హెచ్-10" సంకరజొన్న ముఖ్యాలవంటి గింజలనిస్తుంది. రసము గల మేలురకపు పశుగ్రాసమునిస్తుంది. దీని మొక్కలు వాలిపోవు. ఇది ఇతర మేలు రకాలకన్న 60 నుండి 80 శాతంధాకా ఎక్కువ దిగుబడి నిస్తుంది.

రెట్టింపు దిగుబడినిచ్చే సంకర సజ్జ రకం

మన దేశములోనే మొదటిదయిన "సంకర సజ్జ నెం-1" అన్న రకాన్ని పంజాబులో సృష్టించారు. త్వరలో దేశమంతటా విడుదల చేస్తారు. దీని వలన రైతులు రెట్టింపు సజ్జ దిగుబడులను పొందగలరు. దేశమంతటా ఎక్కడయినా దీనిని పండించ వచ్చును. మామూలుగా సజ్జకు సంకమించే తెగుళ్ళు-వ్యాధులలో చాలా వాటినీ సంకర రకం తట్టుకోగలదు. దీని మొక్కలు వాలిపోవు.

ఈ రకాన్ని వర్షాధారంలోగాని, నీరుపెట్టిగాని పండించవచ్చును. ఖరీఫు పంటకయితే జులైలో విత్తనాలు చల్లడము మంచిది. ఈ రకము మొక్కలు బాగా దుబ్బు చేస్తాయి కనుక వరుసలలో చల్లడానికి హెక్టారుకు 2.5 నుండి 3.5 కిలోల విత్తనాలు సరిపోతాయి. కోత తరాత కూడా దీని కాండములు ఆకుపచ్చగా వుండి చక్కటి పశుగ్రాసంగా పనికివస్తాయి.

ఇంతవరకు మన దేశములో పైరు చేయబడిన అన్ని రకాల సజ్జకన్న ఇది సంద శాతము అధికమైన దిగుబడినీ 10 శాతం యెక్కువ పశుగ్రాసాన్నీ ఇస్తుంది.

ఏడాదిపొడుగునా గ్రాసము నిచ్చే సస్య పరివర్తన

పూసా జయంట్ నేపియర్ గడ్డి, పూసా జయంట్ బర్సీము (ఈజిప్టు కళావరు గడ్డిని బర్సీము అంటారు) నూ ఒక దాని తర్వాత నొకటిగా సస్య పరివర్తనముచేస్తే ఏడాది పొడుగునా పశుగ్రాసానికి కరువువుండదు- అని న్యూఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థవారు తెలుపుతున్నారు.

ప్రపంచంలోని అన్ని రకాల గడ్డి కన్నా యెక్కువ గ్రాసమిచ్చేది పూసా జయంట్ నేపియర్ గడ్డి ఇది హెక్టారుకు ఏడాదికి 90800 కిలోల (2 లక్షల పౌండ్లు) గ్రాసమిస్తుంది- మూడు లేక నాలుగు సారాల కొక సారి దీనిని కోయవచ్చును.

ఇతర బర్సీము రకాలకన్న పూసా జయంట్ బర్సీము 80 శాతం యెక్కువ గ్రాసము ఇస్తుంది- పశుగ్రాసానికి కొరత ఏర్పడే కాలాలములో కూడా ఇది అధిక గ్రాసమిస్తుంది.

ఈ రెండు సస్య పరివర్తనల ద్వారా దేశంలో పశుగ్రాసానికి కరవే లేకుండా చేయవచ్చును!

లాభమూ-ఉపయోగమూ ఇచ్చే పండు "ఫాల్సా"

వాలునిబట్టి కట్టేగట్ల వంరక్షణకూ, నేలకోత వలన ఏర్పడిన సందులను పాగులనూ పూడ్చడానికీ "ఫాల్సా" పండ్ల మొక్కలపెంపకం మంచిమార్గం ఈ మొక్కల వేళ్లు బాగా లోతుకు దిగుతాయి. దట్టంగా అల్లుకుంటాయి. అంచేత మట్టిని గట్టిగా పట్టుకుని వంర ఉంచగలదు ఇటువంటి వేళ్ళుండటం వలననే ఈ మొక్క ఎంతటి ఎండనైనా తట్టుకొనగలదు. మందమైన ఆకులుండడము వలన చలికాలములో హిమపాతాన్నిభరించగలదు ఇంతగట్టి మొక్క ఎక్కువ ప్రయత్నం లేకుండా పెరిగి, చక్కటి పండ్లనిచ్చి లాభాన్నిచేకూర్చగలదు.

ఏ పేలలోనయినా పెరగగల ఈ పండ్ల మొక్కను రైతులు ఎక్కువ భూమి లేకపోతే పొలం చుట్టూ కంచె వలె పెంచవచ్చును. కాయగూరల తోటల మధ్య, మామిడి తోటల మధ్య "ఫాల్సా"ను పెంచవచ్చును.

ఫాల్సాపళ్ళతో చక్కటి "షర్బత్"ను జామ్ (లేహ్యము)నూ, ఊరగాయ లనూ తయారుచేయవచ్చును. హెక్టేరు ఫాల్సాతోట ఏడాదికి 2000 నుండి 2500 రూపాయల ఆదాయంవస్తుంది

మామిడిపళ్ళ కాపులు నష్టపడకుండా చూడండి

పొగ్గుని ఇంధనముగావాడే ఇటుక బట్టీల దగ్గిరగాఉండే మామిడి తోటలలోని పండ్ల కాపులు నల్లబడడం అనే వ్యాధి సంక్రమిస్తుంది. ఈ మచ్చలేర్పడిన పండ్లు చిన్నవిగా ఉండిపోతాయి. మార్పు. ఇట్లాటిపండ్లుఅమ్ముడుపోవు.

100 లీటర్ల నీటిలో 800 గ్రాములు బోరాక్స్ కలిపి మామిడి చెట్లు పూత కొస్తుండగా మొదటి సారి, పూత కాగానే రెండవ సారి. కాయలేర్పడగానే ఆఖరుసారి చల్లితే మామిడి పళ్ళ కాపులు నల్లబడవు. ఇట్లా మందు చల్లడానికి హెక్టేరుకు 55 పైసలుమాత్రమే ఖర్చవుతుంది.

సికింద్రాబాద్ బంగారు వర్తకుని రిట్ పిటిషన్

ఎక్సైజ్ శాఖవారిచే పట్టబడిన బంగారానికి మారుగా బంగారు బాండుకోరుతూ

హైదరాబాద్, డిసెం 7

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి షరీఫుద్దీన్ అహమ్మద్ సికింద్రాబాద్ బంగారువర్తకుడు అనంతాల శంకరయ్య దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను గతశుక్రవారము ఆమోదించి కేంద్ర ప్రభుత్వపు ఆర్థికశాఖవారి విచారణలోగల కేసుకు స్టేఆర్డరు ఇచ్చారు. శాశ్వతిక స్టేఉత్తరువు. నోటీసు జారీచేయబడ్డాయి.

తన దుకాణంలో 1968 సంవత్సరం జనవరి 28 తేదీన పట్టుబడిన బంగారాన్ని 1980 సంవత్సరంలో వాపసు చేసే జాతీయరక్షణనిధి బాండ్లకు పెట్టుబడిగా కేంద్రప్రభుత్వ ఆర్థికశాఖవారు పరిగణించునట్లు ఉత్తరువులుజారీచేయుటకు శ్రీశంకరయ్య తరిట్ పిటిషన్‌లో కోరారు.

భారత రక్షణనిబంధనల ప్రకారము సంకలములో తాను తనవద్ద 1800 గ్రాములబంగారమున్నదని ప్రభుత్వానికి తెలిపానని. శాం 1968 సంవత్సరము జనవరి 28వ తేదీన కేంద్రఎక్సైజ్ శాఖవారు తానుతెలిసినదానికంటేతన వద్ద ఎక్కువబంగారమున్నట్లు కనుగొన్నారని, ఈఎక్కువ బంగారాన్ని తాను ప్రభుత్వానికి తెలుపనందులకు తాను బంగారు కంట్రోలుబిబంధనలను ఉల్లంఘించాడని అబంగారాన్ని స్వాధీనపరచుకొన్నారని, దీనివిషయమై తాను ప్రభుత్వాన్ని పునర్విచారణ జరపాలని కోరానని తనపిటిషన్‌లో శ్రీశంకరయ్య పేర్కొన్నారు.

ఈ పునర్విచారణ కాకపూర్వమే ప్రభుత్వమువారు ప్రకటన. వర్తకులు వారివద్దఉండు బంగారాన్ని జాతీయ రక్షణకుగాను బంగారుబాండ్లలోపెట్టబడిపెట్టవచ్చునని ఒకప్రచురణచేశారని దాని ప్రకారము ఇంతకుపూర్వమే వారివద్ద వుండుబంగారువిల్కలను తెల్పనివారు ఇప్పుడు దానిని 1980 లో వాపసుచేయబడు బంగారు బాండ్లలో పెట్టబడి పెట్టవచ్చునని, అట్టివారిపై ఎలాంటి చర్యతీసికోబడదని ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

ఈప్రకటన ప్రకారము తనవద్దపట్టుబడ్డబంగారాన్ని 1965 అక్టోబరు 19కి పూర్వము ప్రభుత్వానికి తెలుపకుండా దాచిన బంగారముగా పరిగణించి దానికి బంగారుబాండ్ల నివ్వమనిఆయన తన పిటిషన్‌లో కోరుతూ అవిధంగా కేంద్ర ప్రభుత్వఆర్థికశాఖకు ఉత్తర్వు పంపవలసిందిగా కోర్టువారిని కోరారు.

పిటిషనర్ తరపున సికింద్రాబాద్ న్యాయవాది శ్రీకె. వెంకట్రామయ్య వాదించారు.

న్యాయస్థానాల్లో "ప్రమాణం" విలువలు

లా కమిషన్ నివేదికలో ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెం 7

సుప్రీంకోర్టు, హైకోర్టులైతే తప్ప మిగిలిన న్యాయస్థానాల్లో సాక్షుల చేత చేయించే ప్రమాణాల్ని అడ్డి లేయించాలని లా కమిషన్ సిఫారసు చేసింది.

1873 భారతీయ ప్రమాణాలచట్టం గురించిన లా కమిషన్ నివేదిక నేడు లోకసభకు సమర్పించబడింది. సాధారణములో న్యాయస్థానాల్లో ప్రమాణాలు చేయడం మామూలు వ్యవహారమై పోతున్నదని చివరకు చప్రాసీ కూడా ప్రమాణం చెయిస్తున్నందువల్ల ప్రమాణం విలువ తోలోపోతున్నదనీ ఆ నివేదికలో ఉంది.

....

తూర్పు గోదావరి జిల్లారవాణా ఆపరేటర్ల రక్షణనిధి

కాకినాడ, డిసెం 7

ఈనెల 12 వ తేదీన ప్రధానిలాల్ బహద్దూర్ శాస్త్రిరాజమండ్రివచ్చినప్పుడు. 85 వేలు ప్రధానికి అందచేయనున్నారు. 19 వందల గ్రామాల బంగారాన్ని కాండ్లలో పెట్టడానికి తూర్పుగోదావరి జిల్లా రవాణా ఆపరేటర్లు నిర్ణయించారు.

—....

మొరాకో- సిరియా దౌత్య సంబంధాలు

రాబాట్, డిసెం 7,

సిరియాతో దౌత్య సంబంధాలను తెంచుకొనుటకు మొరాకో నిర్ణయించినట్లు అధికార ప్రకటన వెలువడింది.

సిరియా దౌత్య ప్రతినిధి, వారి పరివారం రాబాట్‌లో ఉండడం క్షేమకరమనుగాదన్న భావంతో మొరాకో ఇట్టి నిర్ణయానికి వచ్చింది.

ఇటుకల బట్టీల పొగ గొట్టాల ఎత్తు 45 అడుగులకన్న ఎక్కువ ఉండేటట్లు చేయడం ద్వారా కూడా ఈ వ్యాధిని అరికట్ట వచ్చును.

పాటన్ టాంకుప్రదర్శన అమెరికా అధికారులకు నామర్దాగా తోచిందా!

అలాంటి అక్షేపణలేమీ రాలేదని రాజ్యసభలో శ్రీ చ్యవన్

న్యూఢిల్లీ, డిసెం 7

రాజధాని నగరంలో ఎల్. ఐ. సి. మైదానం పాటన్ టాంకు ప్రదర్శనను అమెరికా దౌత్య కార్యాలయంవారు నామర్దాగా భావించి ఒత్తిడి చేసినందువల్లనే అక్కడనుండి అటాంకును తీసివేసినట్లు కాని నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తెలిపారు. మన సౌకర్యంకోసం అనువుగా ఉండే స్థలానికి దాన్ని మార్చాలనీ ఇప్పుడది కంటోన్మెంటులో ప్రదర్శనకు ఉంచబడిందనీ ఆయన అన్నారు.

భారతసేనలు స్వాధీనపరచుకొన్న ఫెర్గుసన్ టాంకులను తిరిగి ఉపయోగములో పెట్టారని పాటన్ టాంకులకు అవసరమైన విడిభాగాలు కొరకు కాబట్టి వాటిని ఉపయోగించే వీలువేదని మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ చ్యవన్ తెలిపారు.

అమెరికన్ దౌత్య కార్యాలయం వారి అక్షేపణలు, ఒత్తిడులులేకుండా పాటన్ టాంకును ఎల్. ఐ. సి. మైదానం నుండి ఎందుకు తొలగించారని పలువురు ప్రశ్నించారు, దానికి రక్షణ మంత్రి జవాబిస్తూ పాటన్ టాంకును బొంబాయిలోను, ఇతర ప్రదేశాల్లోను కుంభమేళాలోను కూడా ప్రదర్శించడం జరుగుతుందనీ అయితే కేవలము ఒక వర్గపు లేకుండా పాటన్ టాంకును ప్రదర్శించదలచుకోలేదనీ అన్నారు.

ప్రస్తుత స్థితిలో ఆహార దిగుమతులే శరణ్యం

లోకసభలో ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

కొత్తఢిల్లీ, డిసెం 7

పి యల్ 480 క్రిందగాని, మరొక విధముగాగాని వీలయినంత అధికముగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసికోవాలన్నదే తమ అభిమతమని ఆహారకొరత ఏర్పడిన ఈ తరుణములో ఇదేమార్గమని కేంద్ర ఆహారమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం లోకసభలో ఆహారచర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

కొందరుసభ్యులు సూచించినట్లు ఆహారదిగుమతులను ఆపటంవల్ల, అది ప్రజలపాలిటాలతో చెలగాటమే కాగలదని, అవినీతి కాముచేయ మని అన్నారు

ఇప్పుడులు ఎదురైనా పి. ఎల్. 480 దిగుమతులు నెలకు 5 లక్షల టన్నుల చొప్పున వస్తాయనీ, అయితే ఈ పరిమాణం పెంచబడుతుందని మాత్రం చెప్పలేమనీ అన్నారు. వరకాలం వల్ల పంటలు పోయిందింది గింజల కొరత ఏర్పడినదని అమెరికా గుర్తించినదని. మంత్రి చెప్పారు.

కొందరు అమెరికా నుండి ఏవో వచ్చినా పడ్డటారనీ, దేశానికి ఏది మంచిదో దాన్ని దిగుమతి చేసుకోవటములో తప్పులేదని అన్నారు.

ప్రభుత్వం వత్తిడికి లొంగదని దేశక్షేమాన్ని దృష్టిలో పెటుకొనే నిర్ణయాలు తీసుకొంటుందని అన్నారు.

ప్రభుత్వ ఆహార విధానాన్ని విమర్శిస్తూ లోకసభలో ప్రతిపక్షాల వారు తెచ్చిన తీర్మానాలు, అత్యధిక మెజారిటీచే తోసిపుచ్చబడినాయి,

—×

సైనిక రవాణా దళ దినోత్సవాలు

న్యూఢిల్లీ, డిసెం 7

సైనిక రవాణాదళ (ఆర్మీ సర్వీస్ కోర్) దినోత్సవాలు, ఈనెల 7 వ జరుగుతాయి. తెంగుతూరు, మీరట్‌లోని సైనిక రవాణా దళ కేంద్రాల వద్దనూ, పెరంబూరులోని సైనిక రవాణా దళ ఘాతకాల వద్దనూ ముఖ్యముగా ఈ వేడుకలు జరుగుతాయి.

జనాటి కార్యక్రమంలో ఉత్సవ సైనిక విన్యాసాలు. క్రీడల పోటీలు, జంతు రవాణా, సైనికుల ప్రదర్శనాలు "బడాఖానా" మొదలైనవి ఉన్నాయి

సైనిక రవాణా దళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ, సైనిక సిబ్బంది ప్రధాని జనరల్ జె. ఎన్. చౌదరి ఒక సందేశం పంపారు,

సైనిక రవాణా దళాన్ని 1760 లో యేర్పాటు చేశారు. ఇది చాలా పెద్ద దళం, పదాతి దళం తర్వాత ఇంత పెద్ద దళం మరొకటి లేదు. సైన్యంలో అన్ని దళాలలోకీ ఇదే దీర్ఘకాలిక సేవచేసింది. ఆహార పదార్థాలు. పెట్రోలు, చమురు, కందెన తైలాలను సమకూర్చుట, వాటి పంపిణీ ఈ దళం కార్యతైవుంది. యాంత్రిక రవాణాలనూ, జంతు రవాణాలనూ, వైమానిక రవాణాలనూ ఇది నిర్వహిస్తుంది.

వైద్యపరిశోధనపై ప్రసంగాలు

విజయనగరం వైద్యులు డా. పి. ఎస్. రాజు భూరినిధి

న్యూఢిల్లీ, డిసెం 1

వైద్య, ప్రజారోగ్య రంగాలలో పరిశోధన పెంపొందించ వేసేందుకు సముఖులచే ఏటా ఒక ప్రసంగము ఏర్పాటుచేసే నిమిత్తము విజయనగరములో సుప్రసిద్ధ వైద్యులు, ప్రజాసేవకులు అయిన డా॥ పి. ఎస్. రాజు భారత వైద్య పరిశోధన సంఘానికి రూ. 14,800 లు విరాళముగా ఇచ్చారు. ఈ మొత్తతపై ఏటా వడ్డీ రూపేణా వచ్చేఆదాయం ఇలా ప్రసంగాలు ఏర్పాటు చెయ్యడానికి వ్యయం చేస్తారు. ఈ కార్యక్రమం క్రింద మొట్ట మొదటిసారిగా దేశంలో వైద్యవిద్యా వ్యాప్తికీ, వైద్య పరిశోధనాభివృద్ధికీ ఎంతో కృషిచేసి ఈ రంగంలో అపూర్వానుభవం గడించిన మద్రాసు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ఈనెల 11వ తేదీ సాయంత్రము మద్రాసు విశ్వవిద్యాలయంలో "భారత దేశంలో వైద్య పరిశోధనకై పారంపర్య కృషి" అనే విషయంపై ప్రసంగిస్తారు. ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాసుశీలానయ్యర్ అధ్యక్షత వహిస్తారు.

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులు

కేంద్ర విద్యామంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ

హైదరాబాద్, డిసెం 7

విశ్వవిద్యాలయాల్లోనాటి అంతర్ స్వయం ప్రపత్తి కేలాంటి భంగం కలుగకుండా, విద్యావిషయాల్లో ప్రజాప్రతినిధులైన ప్రభుత్వవిభాగాలలోపిరు కూడా సమైక్యతగా వ్యవహరించడం ఉత్తమమైన విషయమని ముఖ్యమంత్రి అన్నారు.

ఈరాష్ట్రంలోని విశ్వవిద్యాయాల సవరణబిల్లు విషయమై రాష్ట్రప్రభుత్వాభిప్రాయాన్ని గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర విద్యాశాఖా మంత్రికి వ్రాసినఉత్తరములో పైవిధముగా తెలిపారు.

ఉపాధ్యక్షుని నియమించు నిధానాలలో అధ్యక్షుడికిపూర్తి అధికారాన్ని ఇవ్వడము అన్నికంటే ఉత్తమవిధానమని ఆయన పేర్కొన్నారు.

ప్యానల్సు తయారుచేసి ఉపాధ్యక్షుని ఎన్నుకొను ఢిల్లీ విధానానికి కూడా చాలవ్యతిరేకాభిప్రాయమున్నదని, ఇందులో ప్యానెల్సుతయారు చేయుసమయం చాలా ఒత్తిడికి అవకాశాలున్నాయని ఇది అంతఉత్కృష్టమైన పద్ధతికాదని, రెండవది పెనెటువారిచే ఎన్నుకోబడడము, ఇది ఒకప్పుడు ఆంధ్ర శ్రీవెంకటేశ్వరావిశ్వవిద్యాలయాల్లో అమలులోఉంది. ఇది అంత ఉత్తమ పద్ధతికాదని, దీనిని వారు వదలుకొన్నారని, మిగిలిన మూడవ పద్ధతి అధ్యక్షుడు నియమించుట, ఇందులో కూడ ప్యానెల్ తయారుచేసి నియమించుటలోవి భూయిష్టమైనందున, అధ్యక్షుడు ప్యానెల్ లేకుండానేఎన్నుకొనుట ఉత్కృష్టమైనపద్ధతిఅనిఆయన విశదీకరించారు.

ఉపాధ్యక్షుని తొలగింపు విషయం చర్చిస్తూ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధానన్యాయాధిపతి, ఇతరన్యాయాధిపతులను తొలగించు విషయమై మన పరిపాలనా విధానములో నిబంధనలు పొందుపరచి యుండగా ఉపాధ్యక్షుని తొలగింపు విషయము నిబంధనలేర్పరచుట ఆపదనికి అంత అగౌరవముగా పరిగణించబడకూడదని తన అభిప్రాయాన్ని ఆయన తెలిపారు.

ఈనిబంధన శాసనసభలో చాలా మార్పులు చెంది చివరకు ఒక ఉపాధ్యక్షుడు చెడుగా వ్యవహరించినప్పుడు, లేక అనర్హుడని తోచినప్పుడు అధ్యక్షుని ఉత్తరువు పై ఒక సుప్రీంకోర్టు న్యాయాధిపతిగాని లేక యితర న్యాయాధిపతిగాని విచారించి నేకముఖుడైన నిష్పక్షపాతిని తొలగించవచ్చునని నిర్ణయింపబడిందని ఆయన తెల్పారు

ఇట్టి నిబంధన మరి ఏ విశ్వవిద్యాలయములోనూ లేదన్నమాత్రాన ఇచ్చట ఉండకూడదను నిర్బంధన ఏదీ లేదని ఆయన విశదపరిచారు.

సెనెట్‌లో కాని సిండికేట్‌లోకాని విద్యావేత్తలకు తగు ప్రాధాన్యం ఇవ్వబడిందని ఆయన వ్యక్తపరిచారు.

ప్రతియొక్క ప్రజా సంక్షేమకార్యక్రమంవలెనే ఉన్నత విద్య అను ప్రజా సంక్షేమ కార్యక్రమం కూడా ప్రజల ఇష్టాయిష్టాలనుసరించి ఉండాలని విశ్వ విద్యాలయాలలో ప్రాంతీయ భాషా బోధనా భాషగా ఉండాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు, రాష్ట్ర ముఖ్యమంత్రులు ముఖ్యతీర్మానాలు చేశారు. ఇట్టి సమస్యలను విశ్వ విద్యాలయాలకు వదలివేయరాదు. ఇట్టి విషయములో ప్రభుత్వ పైఖరి వేరుగా ఉండవచ్చు. ఈ విషయాలన్నింటిని ఆలోచించి విద్యా విధానాల పట్ల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జరగాలని నిర్ణయింపబడిందని ఆయన వ్యక్తపరిచారు.

విద్యావ్యవహారాలలో కూడా ప్రజాప్రతినిధులకు బాధ్యత

విశ్వవిద్యాలయాల చట్ట సవరణను గురించి శ్రీ నంబూదిపాద్ సుముఖత

హైదరాబాదు, డిసెం 7

నిన్న నగరానికి వచ్చిన అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జి. ఎం. ఎస్. నంబూదిపాద్ నేడు ఇంట నగరాల్లోని జైళ్ళలో వున్న అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలను కలిసి మాట్లాడారు. ఇందుకాయనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

ఈవేళ ఆయన విమానములో ఢిల్లీ వెళ్ళారు. 9 నుండి 11 వరకూ ఢిల్లీలో జరిగే వామపక్ష సదస్సుకు ఆయన హాజరౌతారు. ఈ వామపక్ష సదస్సులో కమ్యూనిస్టుపార్టీ అతివాద, మితవాద విభాగాలు, ఎస్. ఎస్. పి, ఆర్. ఎస్. పి. రిపబ్లికన్ పార్టీ, పి. అండ్ డబ్ల్యు పార్టీలు పాల్గొంటున్నాయి.

విశ్వవిద్యాలయాల సవరణబిల్లులను గురించి శ్రీ నంబూదిపాద్ విశేషంగా ఏమీచెప్పలేదుగాని "ప్రజాస్వామ్యంలో విద్యావ్యవహారాలందు కూడా ప్రజాప్రతినిధులకు కొంతబాధ్యత ఉంటుంది" అన్నారు.

కేరళ రాష్ట్రం గెసుకు. తిరుగుబాటు కాంగ్రెసుకు మధ్య సహోద్యోగియిగ వర్కర్ ప్రయత్నిస్తున్నారనీ అది కుదిరితే ఎన్నికలు సాధ్యపడవచ్చుననీ శ్రీ నంబూదిపాద్ పేర్కొన్నారు

న్యూస్ ప్రింటు వాడకం 15 శాతంతగ్గింపు

ప్రకటనలపై 10 శాతం సర్చార్జి: వార్తా పత్రికా సంపాదకుల సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెం 7

దేశంలో న్యూస్ ప్రింటు కొరత పరిస్థితి దృష్ట్యా పేజీలు తగ్గించడము ద్వారాగాని, సర్క్యులేషన్ తగ్గించడం ద్వారాగాని స్వచ్ఛంద నిర్ణయ ముతీసుకొని శనివారం 15 శాతం న్యూస్ ప్రింటువాడకం తగ్గించివేయాలిగానీ దేశములోని పత్రికలకు భారతీయ వార్తాపత్రికా సంపాదకుల సంస్థ కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

దీనితోపాటు జనవరి 1 నుండి అన్ని తరహాల ప్రకటనలపై 15 శాతం సర్చార్జి విధించాలని కూడా ఈ కార్యవర్గం నిర్ణయించింది. జనవరి 1నుండి వార్తాపత్రికల ధరనుకూడా పెంచేవిషయం ప్రాంతీయకమిటీలు నిర్ణయించుకోవాలని సూచించబడింది.

ఎర్రాకులం దగ్గర విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం

ఎర్రాకులం, డిసెం 7

ఇక్కడికి ఆరుమైళ్ళదూరంలోఉన్న తిరువిధురలోని పోలీసు స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలు చేసిన విద్యార్థి దళాన్ని చెదరగొట్టడానికి నేడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగము చేశారు. విద్యార్థులు పోలీసుస్టేషన్ పైరాళ్ళుకూడా రువ్వారనితెలుస్తున్నది, ఒక శాంతిస్టేబుల్ తీవ్రంగా గాయపడినాడనీ పోలీసు అధికారి కథనం.

తిరువిధురలోని వివిధ పాఠశాలల నుండి దాదాపు తొమ్మిది వేల మంది విద్యార్థులు తరగతులకు హాజరుకాకుండా పట్టణాలో ఊరేగింపు తీశారు. స్థానిక పాఠశాలలోనిఒకవిద్యార్థిని గత నవంబరు 11న అనుమానాస్పదమైన పరిస్థితులలో మరణించిందని పోలీసులు సక్రమంగా దర్యాప్తు సాగించాలని, పోలీసు సక్రమంగా దర్యాప్తు సాగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

పై అధికారుల అనుమతి లేకుండా బాష్పవాయుప్రయోగానికిపూనుకున్న పోలీసువారిని సస్పెండుచేస్తూ ఎస్. పి. ఉత్తర్వులిచ్చాడు.

ఆంధ్రా పాలీథిలిన్ ఇండస్ట్రీస్

పాలిథిన్ (ప్లాస్టిక్) లేఫ్లాట్ ట్యూబులు, షీట్స్, సంచులు: అన్ని సైజులు, గేజులలో, గేసెటెడ్ బ్యాగ్స్: తయారు చేయువారు:

ఫ్యాక్టరీ: రవీంద్రభారతిరోడ్ భువనగిరి (సెంట్రల్ రైల్వే), ఆంధ్ర ఫోన్: 7

ఆఫీసు: గంజ్, భువనగిరి సెంట్రల్ రైల్వే (ఆంధ్ర)

సేల్స్ బ్రాంచి:
15-7-594/2, బేగంబజార్ పోస్టాఫీసువద్ద
హైదరాబాద్-12 ఫోన్: 42258

10-12-65 శుక్రవారం మ॥ 12-30కు గొప్ప విడుదల

ఉన్నత కుటుంబాలలో జరిగే నిజాయితీని చిత్రీకరించబడినది.

ది మిస్టరీస్ ఆఫ్ ప్యారిస్

THE MYSTERIES OF PARIS

(డ్యాలిస్కోప్) (ఈస్టుమన్ కలర్)

తా: జీన్‌మారిస్, డానిరాబిన్.

ప్రభాత్ - హైదరాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:

శ్రీసింహాచల క్షేత్ర మహిమ

(తెలుగు)

(వరాహనరసింహస్వామి మాహాత్మ్యం)

తా॥ కాంతారావు, రేలంగి, చలం, రాజనాల, నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, ఇ. వి. సరోజ,

దర్శకత్వం: బి. వి. ప్రసాద్ సంగీతం: టి. వి. రాజు

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ నిం॥దరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్ ప్రభాత్-నిజామాబాద్

—ఎస్. ఎస్. ఎ. వి. రిలీజ్